తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

గురువారం, సెప్టెంబర్ 18, 2025 | సంపుటి-1 సంచిక-277 పేజీలు-16

The Largest Readers Local Digital Daily



# విద్యుత్ శాఖలో అవినీతి అనకొండలు!

## ఏసీబీ దాడులతో బయటపడ్డ ఉదంతం

- తాజాగా మణికొండ ఏడీఈ వద్ద రూ.300 కోట్ల ఆస్తులు
- ఏసీబీ దాడితో భయంగుప్పిట్లో అవినీతి అధికారులు
- గతంలో ఉమ్మడి జిల్లాలో పనిచేసిన ఏడీఈ అంబేద్కర్
- ఇదేకోవలో మరికొంత మంది విద్యుత్ అధికారులు ?
- ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖపై ఏసీబీ ప్రత్యేక నజర్ ?



వివరాలు 3లో

తెలంగాణ విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం కాదు..కాదు.. ఏకంగా అనకొండనే పట్టుబడింది. హైదరాబాద్ మణికొండలో విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అంబేద్కర్ అక్రమంగా సంపాదించిన కోట్లాది రూపాయలు ఏసీబీ సోదాల్లో బయటపడ్డాయి. అక్రమ ఆస్తులతో పాటు, ప్లాట్లు, బంగారం కూడబెట్టినట్లు స్పష్టమైంది. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అధికారులు ఎప్పుడు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డా లక్షలు, కోట్లు లభించడం సహజమే. కానీ ఈసారి పట్టుబడ్డ ఏడీఈ అంబేద్కర్ అధికారి తీరేవేరు. అయన గతంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో పారిశ్రామిక వాడలో అధికారిగా పనిచేసి కోట్లు కూడబెట్టాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగం వచ్చింది మొదలు ఇప్పటివరకు అయన పని చేసిన ప్రతి చోట లక్షలు సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదనపు ఆదాయం వచ్చే చోటే ఆయన పనిచేయడం గమనార్హం. బరితెగింపు ఉంటే ఏదైనా చేయవచ్చన్న ఆలోచనతో అధికారులు వచ్చే జీతం కంటే వేయి రేట్లు సంపాదించొచ్చని నిరూపించాడు. ఇలా ఒక్కడే అధికారికంగారూ. 300 కోట్ల సంపాదన అంటే అనధికారంగా (మార్కెట్ విలువ) వెయ్యి కోట్లపైనే ఉంటుందని ప్రచారం సాగుతోంది. ప్రజల డబ్బులు కొల్లగొట్టే వీళ్ళు దేనికి ఆదర్శమో అర్థం కావడం లేదు.

ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

## మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి బాధ్యత నాదే

- ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేందుకే ప్రజాపాలన
- ప్రజలకిచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- అమరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధి
- తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల గనుల-భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
- మెదక్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



7



6

## త్యాగధనుల ఫలితమే ప్రజాపాలన దినోత్సవం

- జిల్లాను అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతాం : మంత్రి దామోదర్ రాజనర్సింహ

## పెండింగ్ కేసులు చేదించాలి

- ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి
- డైల్-100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలి
- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- పటాన్ చెరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

5





8

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై ఉన్నతాధికారుల ఉదాసీనత !

- డీఎల్‌పీవో నివేదికిచ్చినా తొలగించని వైనం
- కంప్యూటర్ ఆపరేటర్‌ను కాపాడుతున్న హస్తం ఎవరిది ?
- మెమోతో సరిపెడుతున్న జిల్లా పంచాయతీ అధికారులు

అవినీతికి పాల్పడిన ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తు న్నారు. అధికారుల విచారణలో అవినీతికి పాల్పడినట్లు నిర్ధారించినప్ప టికీ సత్వర చర్యలకు పాల్పడాల్సిన ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందులో ఔట్ సోర్సింగ్ ద్వారా ఎంపికైన ఉద్యోగి విషయంలోనే ఇలా వుంటే పర్మినెంట్ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే వారిపై చర్యలు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సైతం స్పందించినప్పటికీ కేవలం మెమో జారీ చేయాలని ఆదేశించడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అవినీతి ఆరోపణలు తేలినప్పటికీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని తొలగించక పోవడంపై పలు విమర్శలకు దారి తీస్తోంది..

(హత్నూర-సిరిన్యూస్)



## అధికారం ఎవరికి శాశ్వతం కాదు

- అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- కలెక్టర్ ప్రావీణ్య అలా మాట్లాడడం బాధ కలిగించింది
- ఎమ్మెల్యే మాణిక్ రావు

5

# అమరుల త్యాగాలు వెలకట్టలేనిది

- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి
- బీఆర్ఎస్ ఆఫీసులో ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్17(సిరి న్యూస్) :** తెలంగాణ సాయుద రైతాంగ పోరాటంలో అమరుల త్యాగాలు వెల్లకట్ట లేనిదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ నాయ కులతో కలిసి ఆమె తెలంగాణ తల్లి చిత్రప టానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాది మంది అసువులు భాసారని గుర్తుచేశారు.ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛా వాయువులు వచ్చాయంటే ఆనాటి అమరవీరుల త్యాగాలు మనంద రికి ఆదర్శమన్నారు. రాచరిక వ్యవస్థలో నుంచి ప్రజాస్వామిక వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్నా మన్నారు. బీఆర్ఎస్ హయాంలో వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు.భారతదేశ బౌగోళిక నిర్మా ణంలో తెలంగాణ భాగం పంచుకున్న ఈ రోజును జాతీయ సమైక్యతా దినంగా మనమంతా ఘనంగా జరుపుకుంటు న్నామని తెలిపారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమిం చిందని,ఆనాటి అపూర్వ ఘట్టాలు జాతి జీవనంలో నిరంతరం సజీవంగా నిలిచి పోయాయని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్లు ఆర్కేశ్రీ నివాస్,సుంకయ్య,సలాం,మయ మల్లేశం,మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట్ ఆర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్, సిహెచ్.శ్రీ నివాస్ రెడ్డి, పట్లోరి. రాజు, నాయకులు లింగ రెడ్డి, కిష్టయ్య,మార్గం.ఆంజ నేయులు,మోచి. కిషన్,సాదిక్ అలీ,చంద్ర శేఖర్ గౌడ్, మధు,పాపయ్య,మహమ్మద్ హుస్సేన్, పెరికే. కిషన్, నియోజకవ ర్గంలోని మండల నాయకులు,మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,బిఆర్ఎస్వి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఆర్ఆర్ఆర్ భూ సేకరణ పనులు
# వేగవంతం చేయాలి
### జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** జిల్లాలో జరుగుతున్న భూసేకరణ పనుల వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , రెవెన్యూ అధికారులను ఆదే శించారు . బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో రీజినల్ రింగ్ రోడ్, రోడ్ ఓవర్ బ్రిడ్జీలు నేషనల్ ఇన్వెస్ట్మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్ కోసం జరుగుతున్న భూసేకరణ అంశాలను సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భ ముగా కలెక్టర్ మాట్లాడుతూ భూసేకరణలో ప్రజల న్యాయమైన హక్కులు కాపాడబ డేలా, రైతులకు న్యాయం జరుగేలా, అలాగే అభివృద్ధి ప్రాజెక్టులు ఆలస్యం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెద్దాపూర్, గిర్మాపూర్ శివాంపేట్ మండలాల్లో భూసేకరణ సమస్యలపై సవివర చర్చ జరిపి, వాటికి సాధ్యమైన పరిష్కారాలను సూచించారు. ముఖ్యంగా రీజినల్ రింగ్ రోడ్ భూసేకరణ విషయమై భూముల సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు . భూసేకరణలో న్యాయం జరిగేలా విక్రయ విలువలను ఆధారంగా పరిగణించాల్సిందిగా పేర్కొన్నారు. అదేవిధంగా, జహీరాబాద్ పరిధిలో ఏర్పాటు చేయబోతున్న నేషనల్ ఇన్వెస్ట్మెంట్ మాన్యుఫాక్చరింగ్ జోన్ నిమ్జ్ కు సంబంధించిన భూసేకరణ పురోగతిని కూడా కలెక్టర్ సమీక్షించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ కార్పొరేషన్ తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (టి జి ఐ ఐ సి)ల మధ్య కుదిరిన అవ గాహన ఒప్పందం మేరకు, నిమ్జ్ లో భాగంగా జహీరాబాద్ స్మార్ట్ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి చేయబడనున్నది. ఈ నేపథ్యంలో పారిశ్రామిక కారిడార్ కోసం అవసరమైన భూముల సేకరణపై అధికారులు సమగ్ర నివేదికను సమర్పించారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారులు, నేషనల్ ఇన్వెస్ట్మెంట్ మాన్యుఫాక్చ రింగ్ జోన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక బజార్ ఏర్పాటు

- లబ్ధిదారులకు చౌకగా ఇసుక
- 1200 రూపాయలకు మెట్రిక్ టన్నుకు ఇసుక లభ్యం

**నర్సాపూర్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టీజీఎండీసీ ఆధ్వర్యంలో నర్సాపూర్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ఇసుక బజార్ ,బుధవారం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు నల్గొండ నుంచి వస్తున్న ఇసుకకు ఒక్క మెట్రిక్ టన్నుకు రవాణా చార్జి కింద 1200 రూ చెల్లించి గ్రామ కార్యదర్శి ద్వారా టోకెన్ తీసుకొని వస్తే ఇసుకను ఇవ్వడం జరుగుతుంది అన్నారు ఇసుక మాఫియాను లేకుండా చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమని అన్నారు. మెదక్ జిల్లాకు పదివేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని



ప్రస్తుతం 3o నుంచి, 40 శాతం ఇండ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని గతంలో పుస్తెలు మెట్టెలు తాకట్టు పెట్టి వైద్యం చేయించుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చిన తర్వాత ఆరోగ్యశ్రీ లో 10 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుం దన్నారు. ఇప్పటివరకు 27 వేల మంది రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య చికిత్సలు చేయించుకున్నారని .అందుకోసం 900 కోట్లు మంజూరు చేయడం జరి గిందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం 800 లక్షల కోట్లు అప్పులు చేశారు.వీటికి భయపడకుండా రేవంత్ రెడ్డి మంచి పరిపాలన అందిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెదక్ జిల్లాకు 20 వేల కొత్త రేషన్ కార్డులు రాష్ట్రానికి 17 లక్షల కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగిందని నిరుపేదలకు మూడు పూటలా సన్న బియ్యంతో అన్నం తినాలనే ఉద్దేశంతో 12 వేల కోట్లు ఖర్చు చేసి సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ఎక్కువ నిధులు వచ్చేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికోసం ప్రభుత్వం జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఇసుక బజారులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.. ప్రస్తుతం నర్సాపూర్ శాండ్ బజార్ లో 1100 మెట్రిక్ టన్నుల ఇసుక ఉందని తెలిపారు. అనంతరం నర్సాపూర్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ సమీపంలో ప్రభుత్వం తరఫున నిర్మించిన నమూన ఇందిరమ్మ ఇల్లును మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నాగేష్ ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, జెడ్పిటిసిలు ఎంపీటీసీలు తాహసిల్దార్ శ్రీనివాస్, టిఎస్ఎండిసి ప్రాజెక్ట్ డైరెక్టర్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు





# విద్యుత్ శాఖలో అవినీతి అన కొండలు!

- తాజాగా మణికొండ ఏడీఈ వద్ద రూ.300 కోట్ల ఆస్తులు
- ఏసీబీ దాడితో భయంగుప్పిట్లో అవినీతి అధికారులు
- గతంలో ఉమ్మడి జిల్లాలో పనిచేసిన ఏడీఈ అంబేద్కర్
- ఇదేకోవలో మరికొంత మంది విద్యుత్ అధికారులు ?
- ఉమ్మడి జిల్లా విద్యుత్ శాఖపై ఏసీబీ ప్రత్యేక నజర్ ?

## ఏసీబీ దాడులతో బయటపడ్డ ఉదంతం



ప్రత్యేక ప్రతినిధి -సిరిన్యూస్) తెలంగాణ విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం కాదు..కాదు.. ఏకంగా అనకొండనే పట్టుబడింది. హైదరాబాద్ మణికొండలో విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అంబేద్కర్ అక్రమంగా సంపాదించిన కోట్లాది రూపాయలు ఏసీబీ సోదాల్లో బయటపడ్డాయి. అక్రమ ఆస్తులతో పాటు, ప్లాట్లు, బంగారం కూడబెట్టినట్లు స్పష్టమైంది. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న అధికారులు ఎప్పుడు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డా లక్షలు, కోట్లు లభించడం సహజమే. కానీ ఈసారి పట్టుబడ్డ ఏడీఈ అంబేద్కర్ అధికారి తీరేవేరు. అయన గతంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో పారిశ్రామిక వాడలో అధికారిగా పనిచేసి కోట్లు కూడబెట్టాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్యోగం వచ్చింది మొదలు ఇప్పటివరకు అయన పని చేసిన ప్రతి చోట లక్షలు సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అదనపు ఆదాయం వచ్చే చోటే ఆయన పనిచేయడం గమనార్హం. బరితెగింపు ఉంటే ఏదైనా చేయవచ్చన్న ఆలోచనతో అధికారులు వచ్చే జీతం కంటే వేయి రేట్లు సంపాదించొచ్చని నిరూపించాడు. ఇలా ఒక్కడే అధికారికంగారూ. 300 కోట్ల సంపాదన అంటే అనధికారంగా (మార్కెట్ విలువ) వెయ్యి కోట్లపైనే ఉంటుందని ప్రచారం సాగుతోంది. బయటపడ్డ ఒక అధికారి పరిస్థితి ఇలావుంటే ఇంకా బయటకు రాకుండా ఉన్న వాళ్ళ వాళ్ళ సంపాదన ఎంత ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు ఉద్యగం బాధ్యత, భద్రత కానీ ఇప్పుడు కేవలం అవినీతి చేయడం మాత్రమే. ఇలా కోట్లు సంపాదిస్తూ అక్రమమార్గం అనుసరిస్తూ ప్రజల డబ్బులు కొల్లగొట్టే వీళ్ళు దేనికి ఆదర్శమో అర్థం కావడం లేదు.

### భయం గుప్పిట్లో అవినీతి పరులు...

ఏసీబీ అధికారుల దాడిలో పెద్దమొత్తంలో పట్టుబడిన ఏడీఈ అంబేద్కర్ సంఘటనతో అవినీతి పరులంతా భయం భయంగా ఉన్నట్టు అదే సంస్థ కార్మికులు, అధికారుల మధ్య చర్చ నడుస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన కొందరు అధికారులు కూడా భారీగా బినామీలతో ఆస్తులు కూడబెట్టిన సమాచారంపై ఇప్పటికే ఏసీబీ అధికారులు నిఘా వేసినట్టు తెల్సింది. ఒక్క ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబందించిన వాళ్లే 10 మందికి పైగా అవినీతి సొమ్మును కూడగట్టినట్టు సంబంధిత అధికారులకు సమాచారం వచ్చినట్టు, అందుకు అనుగుణంగా ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయో సంపూర్ణ సమాచారం కూడా సంబంధిత అధికారులు సేకరించినట్టు తెలిసింది. ఎప్పుడు ఏ అధికారిపై దాడి జరుగుతుందేమోనన్న టెన్షన్ మాత్రం ఆ అవినీతి అధికారుల మధ్య నెలకొన్నట్టు విద్యుత్ శాఖ అధికారుల మధ్య చర్చ జరుగుతోంది. ఒక్క ఏడిఈ స్థాయి అధికారి వందల కోట్లు సంపాదిస్తే ఆపై అధికారులు అంతకు పై ఉన్న అవినీతి అధికారుల పరిస్థితి ఏంటి అనేది ఊహకందనిది. అసలు ఇన్ని ఆస్తులు కూడబెట్టే ఉద్యోగమా? అనే చర్చకు వెళ్తే విద్యుత్ శాఖలో ఒక ఏడిఈ పోస్టు పొందడానికి దాదాపు కోటి ఖర్చు అవుతుందనే ప్రచారం సాగుతోంది. పారదర్శకత పేరుతోనూ పోస్టింగుల్లో అవినీతి ఇక్కడ సర్వసాధారణం. ఆలా రెండు లేదా మూడేళ్ల కోసం కోటివరకు ఇచ్చి వచ్చిన అధికారులు డబ్బులు గుంజడమే లక్ష్యంగా పనిచేస్తుంటే ఇంకేముంది వందలు, వేల కోట్ల సంపాదన సర్వ సాధారణమనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఏసీబీ అధికారులు విద్యుత్ శాఖపై మరింత దృష్టి సారిస్తే మాత్రం వేలాది కోట్ల అవినీతి సొమ్ము ప్రభుత్వ ఖజానాలో చేరడం ఖాయం. అలాగే అవినీతి అనకొండలు జైలుపాలవడం ఖాయమనేది నిజం.

# భూసమస్యలను త్వరగా పరిష్కరించాలి

## వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్

<

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ సాదా బైనామా పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూముల పై అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సాదా బైనామ కు సంబంధించి భూములు కొన్న వారికి, అమ్మిన వారికి నోటీస్ లు ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాదా బైనామ రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ... సాదా బై నామ లలో దరఖాస్తులు రాబోయే రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని నివేదించామన్నారు. అందుకనుగుణంగా అధికారులకు అదేశాలిచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పట్టేదారునికి భూ ఆధార్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టబోతున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏవో యూనస్ ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





# అంతర్వాణి

అంతర్వాణి తేది: 18- 9-25

సుపరిపాలనకు సంబంధించిన విషయాలను ప్రాచీన సాహిత్యం చదివి తెలుసుకోవచ్చు. రాజు ఎప్పుడు ప్రజా సంక్షేమం గురించే ఆలోచించాలని, ప్రజలందరినీ సమానంగా చూడాలని, వర్ణ, వర్గ వివక్షత ఉండరాదని, శుక్ర నీతి విధుర నీతి స్పష్టంగా తెలిపాయి. మనకు నిత్య పారాయణ గ్రంథమైన, ఆదికావ్యమైన శ్రీమద్రామాయణం మానవ జాతికి ఒక మేనిఫెస్టో లాంటిది. అందులో లేనివి ఎక్కడా లేవు. రాజు ఎలా ఉండాలి. రాజధాని ఎలా ఉండాలి. నగర నిర్మాణాలు, తటాకాలు, ఉద్యాన వనాలు, రాజ భవనాలు, కోశాగారము, ఆయుధ గారాలు ఎలా నిర్మించాలో అయోధ్య నగర వర్ణనలో వివరంగా కనబడుతుంది. ప్రజల గుణగణాలు ధర్మవర్తన, వర్ణ సంకర రహితమైన పాలన మొదలగు అంశాలకు ప్రాధాన్యత వివరించబడింది. అయోధ్యలో అగ్ని కార్యము నెరవేర్చనివాడు, సోమయాగము చేయని వారు లేరు. విద్యలను సాంగోపాంగముగా చదివిన వారే గాని అరకొరగా నేర్చిన వారు లేరు. అందరూ సంపద గల వారే. దొంగలు అసలే లేరు. వర్ణ సంకరులు అంతకన్నా లేరు. యజ్ఞయాగాదుల యందు ఆసక్తితో పాటు ఆస్తిక భావకులే ఎక్కువగా గల పట్టణం అయోధ్య నగరం. నాస్తికులు గాని, అసత్య వాదులు గాని, దీనులు గాని , అశక్తులు గాని లేరని రామాయణం చెబుతుంది.

# ఆశ్రితుల పాలిట అభయాల సిరి

## శ్రీ రామచంద్రమూర్తి

### అయోధ్య –సయోధ్యల మధ్య ఉన్న వ్యత్యాసం

అయోధ్యలో యుద్ధము, తగవులు, కలహాలు, పోరాటాలు ఉండవు. కావున శాంతి దరహాస చంద్రికలు పూచే పట్టణమని అవధి లేనిది అవధపురి. ఈ మధ్య ఆధునికంగా అయోధ్య అంటే తగవు అని, సయోధ్య అంటే స్నేహం, సంధి అనే అర్థం ప్రచారంలో ఉంది. కాని వాస్తవంగా సయోధ్య కుదిరింది అంటే స్నేహమని కాదు. వైరము కుదిరింది అని అర్థం. యోధ అనగా యుద్ధమును కోరునదని అర్థం వస్తుంది. అయోధ్య అనగా ఏ రకమైన వివాదము, పోరులేనిది అని అర్థం. ఇదే అసలైన అర్థం. ఈ రెండింటిని వ్యతిరేకార్థములో ప్రయోగిస్తున్నారు. ఇది తప్పు అని చెప్పినప్పటికీ చాలా వరకు గ్రహించేవారు కనబడటంలేదు.

### అయోధ్యానగర వర్ణన

సరయూ నది తీరంలో కోసల రాజ్యానికి రాజధాని అయిన అయోధ్య అక్షరాలా కలహములు లేని పట్టణము. ప్రజలు ధనవంతులు, అనసూయపరులు అని, చెప్పడంలోనే అక్కడి ప్రజల జీవన స్థితిగతులు, జీవన ప్రమాణాలు విధితమవుతున్నాయి. లోకముల చేత ప్రశంసలందుకున్న నగరం అయోధ్యానగరం. వాస్తు పరిజ్ఞానం గల పౌరులు తమ ఇళ్ళను నిర్మించుకున్నారు. ఆ ప్రజలు జీవితంలో ఎప్పుడూ అసత్యములాడని వారు, కామజనకములైన దురభ్యాసములకు లోను గాని వారే ఎక్కువ.

వేట, జూదము, పగలు నిద్రించుట, పరనింద, స్త్రీ లౌల్యము, అతి గర్వము, నృత్య గీతాలు యందు అతి ప్రేమ, వ్యర్థముగా తిరుగుట, క్రోధము ఈ నవ గుణములు పతన హేతువులని, వీటికి దూరంగా ఉండాలని 'మనస్మృతి' హెచ్చరిస్తుంది. కనుక వీనిని విసర్జించాలి. దేవర్షి నారదుడు వాల్మీకి మహర్షి కి శ్రీరాముని చరితమును, అయోధ్యా నగర వైభవాన్ని ముందుగానే తెలిపి, నదులు, పర్వతాలు ఉండేదాకా నిలిచే పవిత్రత కలిగిన రామ కథను రాయమని ఆదేశించాడు. ఆ ఆదేశ ఫలితమే శ్రీమద్రామాయణం అవతరణ. అనుకోకుండా వాల్మీకి నోట వెలువడిన ప్రథమ శ్లోకం "మా నిషాద ప్రతిష్ఠాంత్వం.." అది ఎనిమిది అక్షరములతో పాడుకోవడానికి తంత్రీనాదానికి అనుగుణంగా ఉండే పాద నియమము గల శ్లోకము. అదే మూసలో వాల్మీకి 24 వేల శ్లోకాలతో, ఏడు కాండలతో ఆది కావ్యం శ్రీ మద్రామాయణాన్ని రచించి ఆదికవిగా ప్రాతస్మరణీయుడయ్యాడు.

### ఆశ్రితుల పాలిట అభయాల సిరి

ధర్మాత్ముడు, గుణాత్ముడు, వీరుడు, వేద విజ్ఞానరతుడు, కోదండ విద్యాపారంగతుడు, ఏకపత్నీవ్రతుడు, ఆశ్రిత భక్త జన వత్సలుడు అయిన శ్రీ రామచంద్రుని దివ్య చరితము విన్నా, చదివినా విజ్ఞాన పూర్ణులవుతారని రామాయణం తెలిపింది. శ్రీ రాముని కీర్తి పరిమళాలను గుభాళింపజేసే శ్రీమద్రామాయణం చదివిన వారికి, యశస్సు, శుభాలు కలుగుతాయి.





"సాహిత్య కళా విభూషణ్"
స్వర్ణ నంది పురస్కార గ్రహీత
చౌడూరి నరసింహారావు
ఆధ్యాత్మిక, సామాజిక విశ్లేషకులు



# పెండింగ్ కేసులు చేదించాలి



- ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలి
- పటాన్ చెరు పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ
- డ్యూటీ చాట్, స్టేషన్ రికార్డు ల పరిశీలన
- డైల్-100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలి
- ట్రాఫిక్ సమస్యను అదిగమించడానికి, ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్ చేపట్టాలి
- అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్, సైబర్ క్రైమ్స్ గురించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** పటాన్ చెరు పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డ్ లైన ఆర్డర్ బుక్, డ్యూటి రోస్టర్, పార్ట్-2 మ్యాప్ లను తనిఖీ చేశారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లాంగ్ పెండింగ్ కేసుల చేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, ప్రతి కేసులో నాణ్యమైన, ఇన్వెస్టిగేషన్ చేయాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఉద్యోగుల తాకిడి, స్కూల్స్, కళాశాల బస్సుల వలన అధిక ట్రాఫిక్ సమస్య ఎదురవుతుందని, దీనిని అధిగమించడానికి ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఒ కు పలు సూచనలు చేశారు. సులభ మార్గంలో డబ్బులు సంపాధించాలనే అత్యాశతో యువత ఆన్లైన్ బెట్టింగ్స్ ఆన్లైన్ గేమ్స్ ఆడుతూ.. సైబర్ మోసగాళ్ళ చేతిలో చిక్కి డబ్బులు కోల్పోతూ.. అప్పులు చేసి, చేసిన అప్పులను తీర్చలేక తనువును చాలిస్తున్నారని అన్నారు. గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. అధికారులు సిబ్బంది 24/7 హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలని, దూర ప్రాంతాల నుండి ప్రయాణాలకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలని సూచించారు.



# అధికారం ఎవరికి శాశ్వతం కాదు

- అధికారంలోకి వచ్చాక వడ్డీతో సహా చెల్లిస్తాం
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- కలెక్టర్ ప్రావీణ్య అలా మాట్లాడడం బాధ కలిగించింది
- ఎమ్మెల్యే మాణిక్ రావు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. వారికి మంచిది కాదు. ప్రభుత్వాలు మారుతుంటాయి అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తే మళ్లీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడ ఉన్న వదిలేది లేదు అని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై అదనపు కలెక్టర్ ను చింతా ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కలిసారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాటాడుతూ ప్రజలకు అత్యవసరమైన సమస్యలు గుర్తించి గత ప్రభుత్వంలో నిధులు మంజూరు చేశాం. అభివృద్ధి అడ్డుకునేలా గత ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రద్దు చేశారు. గత ప్రభుత్వంలో మంజూరు అయినా పనులు ప్రారంభించి, నియోజకవర్గానికి ఎన్ని కోట్ల నిధులు తీసుకొచ్చినా స్వాగతిస్తాం సహకరిస్తాం. సంగారెడ్డి, సదాశివపేట ఎస్ డి ఎఫ్ నిధులు , సంగారెడ్డి, సదాశివపేట మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, టియుఎఫ్ ఐడిసి, ఎంఆర్ఆర్ గ్రాంట్, ధోభీ ఘాట్, మినీ హజ్ హౌస్ రూ.2 కోట్ల నిధులు, ఎంపీపీ బిల్డింగ్ పెండింగ్ రూ.85 లక్షలు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కోరారు. బేగంపేటలో ఫిషరీస్ బిల్డింగ్ కోసం స్థలం కేటాయించాలని కోరారు. సంగారెడ్డి సదాశివపేట మున్సిపల్ లో పెండింగ్ లో ఉన్న వెజ్ నాన్ వెజ్ బిల్డింగ్ ను పూర్తి చేయాలని కోరారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డు పనుల్లో నాణ్యత లోపించింది. నాణ్యతగా రోడ్డు మరమ్మతులు చేపట్టాలి. పలుమార్లు నియోజకవర్గ సమస్యలపై వినతులు ఇచ్చిన ఉపయోగంగా లేదు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో కాంగ్రెస్ నేతలు ఏకపక్షంగా మంజూరు చేసుకోవడానికి అధికారులు ఏకపక్షంగా సహకరిస్తున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే లు ఉన్న చోట ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తున్నారు. కలెక్టర్ పై ఎమ్మెల్యే మాణిక్ రావు అసంత్రుప్తి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తీరుపై జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసారు. ప్రజలు ఎన్నుకున్న శాసన సభ్యునికి అవమానపరిచే విధంగా కలెక్టర్ మాట్లాడడం బాధాకరం అని వాపోయారు. ఎమ్మెల్యేకు పూర్తిగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అర్హత ఉంటుంది. ప్రతిపక్షంలో ఉన్నామని జిల్లా ఇంచార్జి మంత్రి 40 శాతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశాలు ఇస్తే కలెక్టర్ ప్రావీణ్య పట్టింపు లేని సమాధానాలు చెప్తున్నారని అన్నారు. ఎక్కడైనా 40 శాతం ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని జీఓ ఉందా అని కలెక్టర్ ప్రావీణ్య ఎదురు ప్రశ్నించడంతో బాధ కలిగించిందిని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి చెప్పినా కానీ కలెక్టర్ లెక్క చేయకపోవడం ఏంటని అన్నారు. నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఇందిరమ్మ కమిటీలు వేసి, ఇందిరమ్మ ఇళ్లు మొత్తం కాంగ్రెస్ నాయకులకె ఇస్తున్నారు. వారికి అధికారులు మద్దతు ఇస్తున్నారు. అధికారులు తీరు మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, బుచ్చిరెడ్డి, సాయి కుమార్, కొండల్ రెడ్డి, ప్రభాకర్, శ్రీధర్ రెడ్డి, విష్ణు తదితరులు ఉన్నారు.

# పీసీపీ ఎన్డీటీ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- అదనపు కలెక్టర్ అధ్యక్షతన పీసీపీ ఎన్డీటీ చట్టం అమలుపై సమీక్ష
- అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ అధ్యక్షతన బుధవారం తన ఛాంబర్ పిసిపి ఎన్ డి టి ఆక్ట్ అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పూర్తిగా నిషేధితమన్నారు. ఇందుకోసం ప్రభుత్వం పిసిపి ఎన్డిటి యాక్ట్ ను అమల్లోకి తీసుకువచ్చింది అన్నారు. పి సి పి ఎన్ డి టి గోడప్రతులు ప్రతి ఆసుపత్రిలో ప్రదర్శించాలని అన్నారు. ఎక్కడైనా ముందస్తు గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే ఆ సంస్థలపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని అల్ట్రా సౌండ్ స్కానింగ్ కేంద్రాల నమోదు స్థితిపై ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. ఫార్మ్ అఫ్ రికార్డుల నిర్వహణ సమర్పణ సక్రమంగా నింపడంపై పరిశీలించారు. అక్రమంగా నడుస్తున్న అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలపై సర్వేవల్ ఇన్స్పెక్షన్ చేపట్టి అవసరమైతే యంత్రాలను సీజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. కోర్టు పెండింగ్ లో ఉన్న కేసులు ఇప్పటికే శిక్ష పడిన కేసుల స్థితిపై అదనపు కలెక్టర్ సమీక్ష జరిపారు. జిల్లాలో బాలికల జనాలను నిష్పత్తి గణాంకాలపై సమీక్షించారు. ముందస్తు గర్భ నిర్ధారణ పరీక్షల నిషేధంపై ప్రజలక అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు గర్భ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని ఆరోగ్యశాఖ, పోలీస్, రెవెన్యూ అధికారులు పరస్పరం సమన్వయం చేస్తూ పిసిపిఎన్డిటి చట్టం అమలులో కఠినంగా వ్యవహరించాలన్నారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పి సి పి ఎన్ డి టి చట్టం ఉల్లంఘన చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశాలు నిరంతరంగా నిర్వహించేల చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రతినెల తనిఖీలు నిర్వహించడం తనిఖీల సంఖ్యను పెంచడం అన్ని అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాల రికార్డులు పరిశీలించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు ప్రజల్లో ఈ చట్టం పై అవగాహన కోసం గోడపత్రికలు ఏర్పాటు చేయడం మీడియా ద్వారా పాఠశాలలో కళాశాలలో విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగ నిర్మల, ఎన్ జి ఓ ప్రతినిధులు, పోలీస్ అధికారులు ఆరోగ్యశాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# త్యాగధనుల ఫలితమే ప్రజాపాలన దినోత్సవం













- జిల్లాను అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలుపుతాం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)** : సంగారెడ్డి జిల్లాను అన్ని రంగాలలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిల్పడానికి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ముందుగా కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి జిల్లా ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ముందుగా జిల్లా ప్రజలకు మంత్రి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్రం (హైదరాబాద్ స్టేట్) విలీనమైనదని తెలిపారు.తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలపడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధానికి చేరువగా ఉన్న సంగారెడ్డి జిల్లాను రాష్ట్రంలోని అగ్రగామిగా అన్ని రంగాలలో తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఇందిరమ్మ ఇండ్లు, రుణమాఫీ, ఉచిత గృహ విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, లాంటి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య, ఎస్పి పరితోష్ పంకజ్, టి జి ఐ ఐ సీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి డీఆర్ఓ పద్మజ రాణి, సంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వకర్మ భగవాన్ సృజనాత్మకతకు ప్రతీక

- సంగారెడ్డిలో విశ్వకర్మ జయంతి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి ఉంది
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- శిల్పులు సమాజ నిర్మాణానికి మూల స్తంభాలు
- టీజీఐఐసీ చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ శిల్పిగా, దేవ శిల్పిగా మహానగరాలను సృష్టించిన మహోన్నత కర్తగా ఆరాధించబడుతున్న శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ గారి యజ్ఞ మహోత్సవం ( జయంతి ) వేడుకలను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహా, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, టిజిఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి కలిసి శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి యజ్ఞ మహోత్సవం లో పాల్గొన్నారు. ఈ సందర్భముగా మంత్రి మాట్లాడారు. విశ్వకర్మ భగవాన్ మనకు సృజనాత్మకత, శిల్పకళ, కర్మనిష్ఠకు ప్రతీక. ఇంజనీర్లు, కళాకారులకు ఈ రోజు ప్రత్యేక మైన రోజు. భగవాన్ విశ్వకర్మను సృష్టికి మొదటి శిల్పి, వాస్తుశిల్పిగా భావిస్తారు. నిర్మాణం, వాస్తుశిల్పం, శిల్పకళ, సాంకేతిక నైపుణ్యాల దేవుడిగా పరిగణిస్తారని తెలిపారు .విశ్వకర్మ పూజ రోజును శిల్పులు, ఇంజనీర్లు, కళాకారులు సాంకేతిక రంగంలో పనిచేసే వ్యక్తులకు ప్రత్యేకంగా భావిస్తారు. విశ్వకర్మ జయంతి రోజున ఫ్యాక్టరీలు, వర్క్ షాపులు , పరిశ్రమల్లో వడ్రంగి నుంచి స్వర్ణకారుడు, కమ్మరి, మేస్త్రీ, శిల్పి, పూజలు చేస్తారు. ఆయన సృష్టించిన దివ్య నిర్మాణాలు, శిల్పాలు మనకు మార్గదర్శకాలు. కార్మికులు, శిల్పులు, వృత్తిదారులు విశ్వకర్మ సంప్రదాయ వారసత్వాన్ని కొనసాగిస్తూ, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రభుత్వం ప్రతి వృత్తిదారునికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందించడానికి కట్టుబడి ఉంది. సంక్షేమ పథకాల ద్వారా విశ్వకర్మ వర్గాల అభివృద్ధి సాధించడానికి కృషి చేస్తుంది మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి అనేది వృత్తిదారుల, శిల్పకారుల పండుగ. సమాజ నిర్మాణంలో కార్మికుల పాత్ర అత్యంత విలువైనది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రతి ఇంటి, ప్రతి నిర్మాణం వెనుక శ్రమజీవి శక్తి



ఉంటుంది. అలాంటి వృత్తిదారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా నిర్మాణ రంగం, యంత్రాల తయారీ రంగాల్లో పనిచేసే కార్మికుల భద్రత, సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధి నిపెంపొందించుకోవాలని, వృత్తులను గౌరవించుకోవాలి. విశ్వకర్మ ఆత్మవిశ్వాసం, అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు. టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతిని ప్రతి సంవత్సరం శిల్పులు, కార్మికులు, కూలీలు, సాంకేతిక రంగంలో పని చేసే వారు అత్యంత భక్తి, శ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. విశ్వకర్మ వృత్తిదారులు, శిల్పులు, కళాకారులు సమాజ నిర్మాణానికి మూలస్తంభాలు. వారికి అవసరమైన సౌకర్యాలు, మార్కెట్ అవకాశాలు కల్పించడమే మన లక్ష్యం. విశ్వకర్మ జయంతి స్ఫూర్తితో అందరూ కృషి, నైపుణ్యాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్, మాధురి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగదీష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య, ప్రజా ప్రతినిధులు, అధికారులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి బాధ్యత నాదే

- ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేందుకే ప్రజాపాలన
- ప్రజలకిచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం
- అమరుల త్యాగాల ఫలితమే నేటి తెలంగాణ అభివృద్ధి
- తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల గనుల-భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి
- మెదక్ లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

<

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 17(సిరి న్యూస్) :** మెదక్ జిల్లా సమగ్రాభివృద్ధి బాధ్యత తనదే. ప్రజలందరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల గనుల భూగర్భ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేందుకే ప్రజాపాలన ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తున్నామని మంత్రి తెలిపారు. బుధవారం మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మంత్రి జాతీయ పతకాన్ని ఎగర వేసి అమరవీరుల స్తూపనికి నివాళ్లు అర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజా పాలనా వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులు అందరికీ నా జోహార్లు అర్పిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు అని తెలంగాణ ప్రాంతం భారతీ యూనియన్ చేరి ప్రజా పాలన మొదలై నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరం లోకి అడుగిడుతున్న శుభసందర్భంగా హాజరైన ప్రతి ఒక్కరికి జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నామ న్నారు.నేడు ఈ స్వేచ్ఛ, స్వాతంత్యం, ప్రజాస్వామ్యం మన సొంతం కావడానికి ఎంతో మంది ఈ గడ్డ మీద అసమాన త్యాగాలు చేశారని, ఆనాటి త్యాగాల ఫలితమే నేటి తెలంగాణా అభివృద్ధికి నాంది పలికిందన్నారు. దేశమంతా 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య సంబరాల్లో కేరింతలు వేస్తుంటే హైదరాబాద్ సంస్థాన ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్ర్యానికై పోరాడారని తెలిపారు. నాటి హైదరాబాదు సంస్థానం 16 జిల్లాలతో తెలుగు, మరాఠీ, కన్నడ భాషల మిశ్రమ సంస్కృతులతో కూడిన సంస్థానంగా ఉండేదన్నారు. హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగా ఉంటుందని నైజాం రాజు ప్రకటించి రాచరిక పాలనను కొనసాగించారని వెల్లడించారు .రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మొదటిసారి అసువులు బాసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రతరమైందన్నారు.ఆనాటి పోరాటంలో తెలంగాణ వీర వనితలైన చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలా దేవి లు కీలక పాత్ర పోషించారని కొనియాడా రు. నల్లగొండ జిల్లా నుంచి బండి యాదగిరి రాసిన "బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లో పోతావు కొడుకో.. నైజాం సర్కారోడో..." పాట సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసి రాచరిక ప్రభుత్వం పై తిరుగుబాటు చేయడానికి ప్రజల్లో చైతన్యం రగిలించిందన్నారు. ప్రపంచ పోరాటాల చరిత్రలో తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు .అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ,



హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి వల్ల 17 సెప్టెంబర్ 1948 నాడు హైదరాబాద్ సంస్తనం భారత దేశంలో విలీనమిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందని, ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించిందన్నారు. ఇందిరమ్మ గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నామన్నారు విద్య,వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మహిళా మరియు శిశు సంక్షేమం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటులు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించడం గర్వ కారణమన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3.55 కోట్ల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని చెప్పారు.దీని ద్వారా మహిళలకు 87 కోట్ల 81 లక్షల రూపాయల లబ్ది చేకూరడం జరిగిందన్నారు.గృ



హజ్యోతి సమర్థవంతంగా అమలవుతుందని మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 27 వేల 381 విద్యుత్ వినియోగదారులకు 200 యునిట్లలోపు జీరో బిల్లు జారి చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 69 కోట్ల 19 లక్షల సబ్సిడి అందజేసినట్లు పేర్కొన్నారు. రైతు భరోసా ద్వారా జిల్లాలో వానాకాలం 2025 సంవత్సరమునకు గాను 2,62,043 రైతుల ఖాతాల్లో 220. 84 కోట్ల రూపాయలు అందజేయడం జరిగిందని, రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు 87 వేల 491 మంది రైతన్నలకు 645. 41 కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ 10 లక్షలకు పెంచడం ద్వారా జిల్లాలో 25 వేల 826 మంది పేదలు చికిత్సలు పొందగలిగారని, అందుకు గాను ప్రభుత్వం 68 కోట్ల 84 లక్షల రూపాయలు ఖర్చు చేశామని చెప్పారు.జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి, నర్సింగ్ కాలేజిలను ప్రారంభించడం జరిగిందన్నారు. కొత్త మెడికల్ కాలేజి బిల్డింగ్ కొరకు రూ 180 కోట్లు నర్సింగ్ కాలేజి బిల్డింగ్ కొరకు రూ 26 కోట్లు మంజూరు చేశామన్నారు.పేదలకు రూ 500 కే వంట గ్యాస్ అందిస్తున్నామని ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 32 వేల 579 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా సెప్టెంబర్ 2025 మాసమునకు గాను 4 వేల 850 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో 18 వేల 808 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని,కార్డులలో పిల్లలను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 80 వేల 130 దరఖాస్తులను విచారణ జరిపి ఆమోదిస్తూ వీరికి ఈ నెలలోనే 598 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలో 74 వేల 265 విద్యార్థులకు



రెండు జతల ఏకరూప దుస్తులను మరియు పాఠ్యపుస్తకాలను, వర్క్ బుక్స్ నోట్బుక్లు ఉచితంగా అందించామని. ఈ సంవత్సరం నుండి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల 32 వేల 773 విద్యార్థులకు కూడా నోట్బుక్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు.అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల,హాస్టల్ లలో చదివే విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు.ప్రభుత్వ జూనియర్ కాలేజీల మరమత్తుల కొరకు 3 కోట్ల 26 లక్షల రూపాయలు మంజూరు చేశామని,జిల్లాలో కొత్తగా రూ 200 కోట్ల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రేసిడేన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి విడతలో 457 కోట్ల 70 లక్షల వ్యయంతో 9 వేల 154 ఇండ్లు మంజూరు కాగా ఇందులో అత్యదికమైన ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో కలవని, ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటి వరకు 2 వేల 295 లబ్దిదారులకు 22 కోట్ల 96 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు పంచాయతి రాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏడుపాయల వనదుర్గ అమ్మవారి పరిసరాల అభివృద్ధి కొరకు రూ 35 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగిందని, మెదక్ చర్చి పరిసరాల అభివృద్ధి కొరకు రూ 29.18 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించామన్నారు. జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్,గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ చరిత్ర భవిష్యత్ తరాలకు తెలపాలి

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** విశ్వకర్మ చరిత్ర భవిష్యత్ తరాలకు తెలపాలని జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.విశ్వకర్మ జయంతి ని పురస్కరించుకొని బుధవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో శ్రీ విశ్వకర్మ మహర్షి చిత్రపటానికి నివాళులు మంత్రి వివేక్ వెంకటస్వామి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. విశ్వకర్మ మహర్షి కర్మయోగం, శిల్పకళ, నిర్మాణ శాస్త్రం, యాంత్రిక విజ్ఞానానికి ఆది పితామహుడిగా భావించబడతారని కొనియాడారు. నేడు మనం కేవలం ఉత్సవం జరుపుకోవడమే కాకుండా, విశ్వకర్మ




మహర్షి బోధించిన శ్రమకు గౌరవం, కర్మకు ప్రాధాన్యం, నైపుణ్యానికి విలువ అనే సందేశాన్ని మన జీవితంలో ఆచరణలో పెట్టుకోవాలని కోరారు.ప్రతి పని చిన్నది పెద్దది అని చూడకుండా, కష్టపడి, నిజాయితీతో పనిచేస్తేనే మన జీవితం సార్థకమవుతుందని, అందువల్ల మనమందరం శ్రమకు గౌరవం ఇవ్వాలన్నారు. చేసే పనిలో పెంపొందించుకోవాలన్నారు. సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సంకల్పిద్దామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావ్ కాంగ్రెస్ జిల్లా నేతలు ఆంజనేయులు గౌడ్, రాజిరెడ్డి, తొడుపునూరి చంద్రపాల్, బొజ్జ పవన్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరుశరామ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగిపై ఉన్నతాధికారుల ఉదాసీనత !

- డీఎల్‌పీవో నివేదికిచ్చినా తొలగించని వైనం
- కంప్యూటర్ ఆపరేటర్‌ను కాపాడుతున్న హస్తం ఎవరిది ?
- మెమోతో సరిపెడుతున్న జిల్లా పంచాయతీ అధికారులు



**(హత్నూర-సిరిన్యూస్)** అవినీతికి పాల్పడిన ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు ఉదాసీనతగా వ్యవహరిస్తున్నారు. అధికారుల విచారణలో అవినీతికి పాల్పడినట్లు నిర్ధారించినప్పటికీ సత్వర చర్యలకు పాల్పడాల్సిన ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. అందులో ఔట్ సోర్సింగ్ ద్వారా ఎంపికైన ఉద్యోగి విషయంలోనే ఇలా వుంటే పర్మినెంట్ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే వారిపై చర్యలు ఏ విధంగా ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ సైతం స్పందించినప్పటికీ కేవలం మెమో జారీ చేయాలని ఆదేశించడం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అవినీతి ఆరోపణలు తేలినప్పటికీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని తొలగించక పోవడంపై పలు విమర్శలకు దారి తీస్తోంది..

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటు న్నా అధికారులు మాత్రం నిమ్మకుండి పోతున్నారు. గత పంచాయతీ పాలనలో పాలకులు నియమించిన కంప్యూటర్ ఆపరేటర్ బాలమణి ప్రజలు కట్టే పన్నులను పాత రసీదు బుక్కులో నుండి రసీదులు ఇస్తూ ఆ డబ్బును మాయం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. పన్ను కట్టేందుకు వచ్చే వారికి పాత బకాయిలు ఉన్నాయని చెబుతూ వారి నుండి డబ్బు కట్టించుకొని ముగిసిన రసీదు బుక్కు నుండి రసీదులు ఇస్తున్నారు. కొత్త పన్నులకు మాత్రం కొత్త బుక్ నుండి రసీదు ఇస్తున్నట్లు విచారణలో తేలింది. అయితే వసూలు చేసిన పాత బకాయిలను ఏం చేశారనేది ఇంకా తేలలేదు. ఈ విషయమై పంచాయతీ ఉన్నతాధికారు లకు ఫిర్యాదు చేయడంతో డీఎల్‌పీవో అనిత గత నెలక్రితం విచారణ చేపట్టారు. ఈ సమయంలో పన్నుల రసీదు బుక్కులు ఎక్కడున్నాయని కంప్యూటర్ ఆపరేటర్ బాలమణిని ప్రశ్నించగా ఇంట్లో పెట్టానని చెప్పి తీసుకురావడంతో అసలు విషయం బయట పడింది. గత పాలకుల సమయంలోనే ముగిసిపోయిన రసీదు బుక్కులలో పాత బకాయిలను రాసి చెల్లింపులు తీసుకున్నట్లు తేలింది. ఇంతకాలంగా ప్రజలు చెల్లించిన పాత బకాయిలు ఏమయ్యాయో అర్థంగాని పరిస్థితి ఏర్పడింది. దీంతో డీఎల్‌పీవో నివేదికను తయా రు చేసి జిల్లా పంచాయతీ అధికారికి అప్పగించారు. నివేదిక సమర్పించి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అవినీ తికి పాల్పడిన ఔట్ సోర్సింగ్ సిబ్బందిపై చర్యలు తీసు కోవడానికి ఎందుకు ఇంత ఉదాసీనత చూపుతున్నారో అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

### మెమోతో సరిపెడుతున్న అధికారులు ?

దౌల్తాబాద్ గ్రామ పంచాయతీలో ఔట్ సోర్సింగ్ కింద పనిచేస్తున్న బాలమణి అవినీతికి పాల్పడినట్లు స్వ యంగా డీఎల్‌పీవో అనిత విచారణలో తేలడం, నివేదిక అందించినా జిల్లా పంచాయతీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ విషయంలో సిరి ప్రశ్ని స్తే మెమో జారీ చేస్తున్నట్లు తాపీగా చెప్పడం గమ నార్హం. పర్మినెంట్ ఉద్యోగి అవినీతికి పాల్పడితే సస్పెండ్ చేసే ఉన్నతాధికారులు ఔట్ సోర్సింగ్ ఉ ద్యోగిపై ఎందుకింత ప్రేమ ఒలకబోస్తున్నారో అర్థం కావడం లేదు. ప్రజల సొమ్మును అప్పనంగా కాజేసిన కం ప్యూటర్ ఆపరేటర్ బాలమణిని ఏ రాజకీయ శక్తి కాపా డుతుందోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్‌కు సైతం అసలు విషయం దాచిపెట్టి తప్పుడు నివేదిక అందించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్ బాలమణిని విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన వాటికి శాశ్వత పనులు చేపడుతాం

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 17(సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల వల్ల వివిధ శాఖల ద్వారా నష్టాన్ని అంచనా వేసి శాశ్వతంగా చేపట్టే పనులపై రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు.ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులు చేసి రవాణాలను పునరుద్ధరించడం జరి గిందన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆయా శాఖల అధికారులతో వరద నష్టం అంచనాలపై సమీక్షించారు. ప్రకృతి విపత్తుల నేపథ్యంలో జిల్లాకు భారీ నష్టం ఏర్పడిందని ప్రభుత్వానికి నివేదికలు అందించడం కోసం శాశ్వత మరమ్మత్తులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేశారని తెలిపారు. ప్రస్తుతం తాత్కాలిక మరమ్మత్తులు చేసి రవాణాను పునరుద్ధరించడం జరిగిందని, శాశ్వత మరమ్మత్తులపై ప్రభుత్వానికి నివేదించి తద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. దుర దృష్టవశాత్తు హవేలి ఘనపూర్ మండలంలో వరదల్లో ఇద్దరు చనిపోయారని ప్రభుత్వం తరపున కుటుంబానికి రూ 5 లక్షల చొప్పున ఇద్దరికీ మెదక్ ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లుగా వివరించారు. వరద నష్టం అంచనాలను ప్రభుత్వం ద్వారా అందించే పరిహారాలపై సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి తో సంప్రదింపులు జరిపి మెదక్ జిల్లాను వరద నష్టాల నుంచి సాధారణ స్థితికి వచ్చే విధంగా చర్యలు చేపడతామన్నారు. తక్షణ సహాయం కింద రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు రూ 10 కోట్లు మంజూరు చేసిందని, ఈ మొత్తాన్ని తాత్కాలిక మరమతులకు ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఇతర శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.



# భూసమస్యలను త్వరగా పరిష్కరించాలి



- వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్

**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో హైదరాబాదు నుండి రాష్ట్ర రెవెన్యూ సెక్రెటరీ లోకేష్ కుమార్ సాదా బైనామా పరిష్కారం, భూభారతి పెండింగ్ దరఖాస్తులు, ప్రభుత్వ భూముల పై అదనపు కలెక్టర్ బెన్ షా లోమ్, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సాదా బైనామ కు సంబంధించి భూములు కొన్న వారికి, అమ్మిన వారికి నోటీస్ లు ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి సాదా బైనామ రెగ్యులరైజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ...సాదా బై నామ లలో దరఖాస్తులు రాబోయే రోజుల్లో పూర్తి చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని నివేదించామన్నారు. అందుకనుగుణంగా అధికారులకు అదేశాలిచ్చామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి పట్టేదారునికి భూ ఆధార్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్ట బోతున్నామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏవో యూనస్ ఏడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవ వేడుకలు



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఆనాడు లక్షలాది మంది పాల్గొని వేలాదిమంది అసువులు బాసారని ఆనాటి రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి మనకు స్వేచ్ఛ వాయువులు వచ్చాయంటే అమరవీరుల త్యాగాలు మనందరికీ ఆదర్శమని అన్నారు రాచరిక వ్యవస్థ నుంచి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి సమైక్యమైన రోజు కాబట్టి జాతీయ సమైక్యత దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు భారత దేశ భౌగోళిక నిర్మాణంలో తెలంగాణ భాగం పంచుకున్న ఈ రోజును సమైక్యత దినంగా మనం ఘనంగా జరుపుకుంటున్నామని తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని, ఆనాటి అపూర్వ జ్ఞాపకాలు జాతి జీవనంలో నిరంతరంగా సజీవంగా నిలిచిపోతాయని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు సొసైటీ చైర్మన్లు డైరెక్టర్లు విద్యార్థి యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూలీ పని ముసుగులో గంజాయి దందా



**నర్సాపూర్, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** మనోహరబాద్ పారిశ్రామిక ప్రాంతంలో అక్రమంగా గంజాయి విక్రయాలు జరుగుతున్న సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ అధికారులు మెదక్ జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి D. P. E. O G. శ్రీనివాస్ రెడ్డీ ఆదేశాలమేరకు ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సి ఐ,వారి సిబ్బంది నిఘా ఏర్పాటు చేసి మనోహరబాద్ పారిశ్రామిక ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులను విచారించగా కావేరి పైపుల కంపెనీ ప్రక్క న S.S.A.F కోల్డు స్టార్ పరిశ్రమ నందు బీహార్ రాష్టానికి చెందిన ముకేశ్ కుమార్ (29) నివాసం ఉంటున్న గదిని తనిఖీ చేయగా నల్లటి సంచిలో 1.350 గ్రాముల గంజాయి లభించిందని కూలీ పని చేసుకుంటూ మనోహర బాద్ చుట్టు ప్రక్కల గ్రామాల యువకులకు గంజాయి విక్రయాలు చేస్తున్నాడని ఎక్సైజ్ అధికారులు తెలిపారు ముఖేష్ ను విచారించగా అధిక డబ్బును సంపాదించాలని ఉద్దేశంతో గంజాయి విక్రయము చేస్తున్నాను చెప్పారని గంజాయిని ,అతని చరవాణిని సీజ్ చేయడం జరిగిందని తదుపరి విచారణ నిమిత్తం SHO నర్సాపూర్ అధికారులు తెలిపినారు ట్రాన్స్ స్పోర్ట్స్ సీ ఐ గోపాల్ మాట్లాడుతూ అక్రమంగా గంజాయి మత్తు పదార్థాలు విక్రయాలు చేసిన వారి వివరాలు తమకు తెలుపాలని ఆ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపినారు ఎస్ ఐ బాలయ్య హెడ్ కానిస్టేబుల్ చెంద్రయ్య కానిస్టేబుల్స్ రాజు నరేష్ రవి హరీష్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా వ్యాయామ దుస్తుల పంపిణీ



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** మండలంలోని చందాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కే తోటవ్వ తన కుమారుని పుట్టినరోజు సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికి ప్రైవేటు పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు వేసుకునే మాదిరిగా స్పోర్ట్స్ డ్రెస్, వ్యాయామ దుస్తులు పంపిణి చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదుకున్న విద్యార్థులే ఉన్నత స్థాయి ఉద్యోగాలలో ఉన్నారని కాబట్టి ప్రతి విద్యార్థి అన్ని రంగాలలో రాణించి పేరు ప్రఖ్యతలు సంపాదించాలని అన్నారు. విద్యార్థులందరికీ స్పోర్ట్స్ డ్రెస్సులు అందించిన ఉపాధ్యాయురాలు కే తోటవ్వ ని పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెతుకు పరమేశ్వర్ రెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వడ్ల లావణ్య, పంచాయతీ సెక్రెటరీ సంతోష్, మాజీ సర్పంచ్ పడాల సిద్ధిరాములు, సురేష్ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్17 (సిరి న్యూస్) :** అప్పుల బాధ భరించలేక రైతు తన సొంత వ్యవసాయ బావి వద్ద ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కామారం తాండ లో చోటు చేసుకుంది స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిన్న శంకరంపేట మండలం కామారం పెద్దతండా నివాసి అయిన లంబాడ రవీందర్/దేవసోత్ రవి తండ్రి లాలు వయసు 44 సంవత్సరాలు తన కొత్త ఇంటి నిర్మాణానికి అప్పు ఎక్కడ దొరకడం లేదని తీవ్ర మనస్థాపంతో వ్యవసాయ భూమి వద్ద గుడిసెలో వాసం కట్టెకు ప్యాకింగ్ లో వాడి నైలాన్ పట్టితో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని మృతిని భార్య దేవాసోత్ సోని/కవిత తెలిపారు. ఇతడికి వెంకటి(19), వినోద్(15) ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

# తీరనున్న రిజర్వేషన్ బుకింగ్ కష్టాలు






**చేగుంట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** చేగుంట,మెదక్ ఎంపి మాధవనేని రఘునందన్ రావు ఇచ్చిన మాట ప్రకారం వడియరం(చేగుంట) రైల్వే స్టేషన్ లో రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ మంజూరు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం ఈరిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు తో లోకల్ ప్రయాణికులతో పాటు చేగుంట,మాసాయిపేట శ ంక ర ంపేట , నార్సింగి, దౌల్తాబాద్ మండలాలలో జీవిస్తున్న దాదాపు 20 రాష్ట్రాల ప్రయాణికులకు తీరనున్న కష్టాలు. ఈ నెల 22-09-2025 సోమవారం రోజున ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా రిజర్వేషన్ బుకింగ్ కౌంటర్ ప్రారంభం అవుతుంది అని తెలియచేశారు,



# తూప్రాన్ లో ప్రధాని జన్మదిన వేడుకలు

- ప్రభుత్వ ఆసుపత్రి మహిళా సిబ్బందికి చీరల పంపిణీ
- తూప్రాన్ మున్సిపల్ బీజెపి అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్

**తూప్రాన్, సెప్టెంబర్, 17 (సిరి న్యూస్) :** ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 75వ జన్మదినోత్సవం సందర్భంగా తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గవర్నమెంట్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న హౌస్‌కీపింగ్ మహిళా సిబ్బందికి బీజేపీ తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షులు భూమన్నగారి జనకిరాంగౌడ్ స్వయంగా చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, సిబ్బంది, బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. భూమన్నగారి జానకిరామ్ గౌడ్ మాట్లాడుతూ మోదీ గారు తన 11 ఏళ్ల ప్రధానమంత్రి పదవీకాలంలో దేశం ప్రతి రంగంలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లారు అని అన్నారు. పేదల సంక్షేమం కోసం జన ధన్, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్, పీఎం ఆవాస్ వంటి అనేక పథకాలు అమలు చేశారని అన్నారు. రైతుల కోసం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, సాధారణ ప్రజల కోసం ఉచిత గ్యాస్ కనెక్షన్, ఆరోగ్య బీమా వంటి పథకాలు అమలుచేసి కోట్లాది ప్రజలకు మేలు చేశారన్నారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు అని తెలిపారు. అలాగే మోదీ గారు ప్రపంచ వేదికపై భారత్‌ను గౌరవనీయ స్థానంలో నిలబెట్టారన్నారు. దేశాన్ని ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చారన్నారు. దేశ భద్రతను బలపరిచారన్నారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక రంగాల్లో కాశీ విశ్వనాథ్ కారిడార్, రామ మందిరం వంటి కలలను సాకారం చేశారు అని అన్నారు. ఈ రోజు మోదీ గారి 75వ జన్మదినం సందర్భంగా ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటు ప్రజలకు ఆయన పథకాలను వివరించాలని సంకల్పించుకున్నాం అని అన్నారు. ఆయన దీర్ఘాయుష్షుతో దేశానికి మరిన్ని సంవత్సరాలు సేవ చేయాలని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ సంఖ్య యాదగిరి, బీజేపీ సీనియర్ లీడర్ జంగంపేట సాయిబాబా గౌడ్, మున్సిపల్ జనరల్ సెక్రటరీ పోతరాజు శరత్ , బిజెపి నాయకులు సచిన్ గౌడ్, బాబు, సిద్దిరాములు యాదవ్, రావెల్లి నవీన్, పశుల మహేష్ తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రధాని జన్మదిన వేడుకలు



**మనోహరాబాద్, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలను బుధవారం బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాళ్లకల్ బంగారమ్మ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. గజ్వేల్ లో నిర్వహించే రక్తదాన శిబిరానికి తరలి వెళ్లారు. ఈ వేడుకల్లో బిజెపి జిల్లా కన్వీనర్ నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు, పురం మహేష్ ముదిరాజ్, కమ్మరి నరేందర్ చారి,భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, మండల కన్వీనర్ నరేష్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కరాటే మల్లేష్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సాదు సత్యనారాయణ, మల్లేష్, కొత్తూరు మల్లేష్, నర్సింలు ముదిరాజ్, ఎర్ర కృష్ణ, కుమ్మరి నాగరాజు, శేఖర్ గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని జన్మదిన వేడుకలు



**వెల్దుర్తి సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోదీ దీర్ఘాయుష్షు, మంచి ఆరోగ్యం కోసం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున దేవస్థానం లో స్వామివారికి అభిషేకం అర్చన, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని పార్టీ నాయకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పడిగదాసు,సీనియర్ నాయకులు కర్రెవెంకటేశం, ప్రధాన కార్యదర్శి మల్లేశం గౌడ్, మాజీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు కుస్తి బాలకిషన్, బూత్ అధ్యక్షులు కొండి రమేష్, రంజిత్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, బాబు వినయ్ మరియు విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలను సందర్శించిన ఉత్తరప్రదేశ్ అధికారులు, సర్పంచులు



- సహాయ సంఘాల, ఉపాధి పనులు నర్సరీలు, అంగన్వాడీ కేంద్రాలు పరిశీలన

**నర్సాపూర్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన అధికారులు సర్పంచులు తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెవలప్ మెంట్ (TGIRD) ఆధ్వర్యంలో అనిల్ కుమార్ మార్గదర్శకంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు క్షేత్ర పర్యటనలో భాగంగా బుధవారం నర్సాపూర్ మండలంలోని ఆవంచ, రెడ్డిపల్లి గ్రామాలను సందర్శించడం జరిగింది. యంపిడిఓ మధులత ఇక్కడ జరుగుతున్న పనులను పరిశీలించి క్షేత్రస్థాయిలో వారి సందేహాలను నివృత్తి చేసుకోవడం జరిగింది ముఖ్యంగా పంచాయతీలో జరుగుతున్న తడిచెత్త పొడిచెత్త, ఈ పారిశుద్ధ్యం కార్యక్రమం పంచాయతీ నిధుల సమీకరణ ఉపాధి పనులు వాటర్ హర్వెస్టింగ్ నర్సరీ పనులు స్వయం సహాయక సంఘాల పనితీరు గురించి తెలుసుకోవడం జరిగింది వీటితోపాటు వివిధ ప్రభుత్వ పథకాలు గురించి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడి, పాఠశాలలు, నర్సరీలను సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో డి యల్ పి ఓ సాయిబాబా యంపిఓ శ్రీనివాస్ ఏపిఓ అంజిరెడ్డి ఏపియం సంగమేశ్వర్ టిఏ మురళి IKP సిసిలు పంచాయతీ కార్యదర్శులు ఎఫ్ఏలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

- సీపీఐ మండల కార్యదర్శి ఎర్ర దాసు



**మెదక్ ప్రతినిధి:సెప్టెంబర్17 (సిరి న్యూస్) :** తెలంగాణ విలీన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి ఎర్ర దాసు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17తె లంగాణ విలీన దినోత్సవం సందర్భంగా మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తా లో సిపిఐ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎంతగానో ఉందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు సాయుధ రైతాంగ పోరాటం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మగ్దూమ్ మొయినొద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, రావి నారాయణ రెడ్డి లాంటి యోధులు ఎన్నో పోరాటాలు చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో చేపట్టే ప్రభుత్వ పథకాలకు కమ్యూనిస్ట్ నాయకుల పేర్లు పెట్టాలని డిమాండ్ చేశారు. తొలి సార్వత్రిక ఎన్నికల్లో నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు సాధించి పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన రావి నారాయణ రెడ్డి విగ్రహాన్ని పార్లమెంట్ లో ప్రతిష్ఠింపజేయాలని డిమాండ్ చేశారు.

# ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి తగదు




- టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్

**మెదక్ ప్రతినిది:సెప్టెంబర్ 17(సిరి న్యూస్) :** ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక టీఎన్జీవోభవన్లో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పెండింగ్ బిల్లులు, కరువు బత్యం, నూతన పిఆర్సి ఆరోగ్య కార్డుల అమలుపట్ల ప్రభుత్వం గత 18 నెలలుగా తాత్సారం చేస్తుందని, ప్రభుత్వం వద్ద దాచుకున్న తమ సొంత డబ్బులు రాక ఉద్యోగులు మనోవేదనకు గురవుతున్నారని, ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రజా సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులు అంకుంటిత దీక్షతో తమ విధులు నిర్వహిస్తున్నారని, ఉద్యోగుల హక్కులను కాపాడే బాధ్యత ప్రభుత్వం పైన ఉందని, ఉద్యోగుల పాత పెన్షన్ విధానం ప్రవేశ పెట్టే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉద్యోగులపై చిత్తశుద్ధితో వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. చార్మినార్ జోన్ సాధనకు త్వరలో అన్నివర్గాల ఉద్యోగులతో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘపరంగా వృత్తిపరంగా పదోన్నతులు పొందిన సభ్యులను శాలువాతో సన్మానించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి మీనికి రాజ్ కుమార్ పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారు. పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా కార్యదర్శిగా కాయితి సంతోష్ ను నియామకం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాండ్ల అనురాధ, జిల్లా సహ అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, కోశాధికారి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఫజులుద్దీన్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు మరియా, సతీష్, సలావుద్దీన్, నర్సాపూర్ యూనిట్ అధ్యక్షులు శేషాచారి, ఏడుపాయల వనదుర్గ యూనిట్ కార్యదర్శి ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షులు జంగం నగేష్, ఇరిగేషన్ ఫోరం కార్యదర్శి శ్రీ హర్ష, హెచ్ డబ్ల్యు ఓ ఫోరం కార్యదర్శి శేఖర్, ఏఈఓ ఫోరమ్ కార్యదర్శి రాజశేఖర్, మెడికల్ ఫోరం కార్యదర్శి మంజుల తదితరు ఉద్యోగులు పాల్గొన్నారు.

# వీధిదీపాలు ఏర్పాటు చేయాలి

- వీధిదీపాలు లేక చీకటిగా మారిన వీధులు
- శివ్వంపేట గ్రామస్థుల డిమాండ్



**శివ్వంపేట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** శివ్వంపేట మండల కేంద్రంలో రాత్రివేళలలో చీకటి చుట్టుముట్టుతోంది. ప్రధాన వీధులు, కాలనీలు, రహదారులపై వీధిదీపాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు రాత్రి సమయంలో నడిచేందుకు భయపడుతున్న పరిస్థితి నెలకొంది. రామాలయం వద్ద ఉన్న ప్రమాదకరమైన కోనేరు వద్ద కూడా దీపాలు లేకపోవడంతో ప్రజలు వెళ్ళడానికి భయాందోళన చెందుతున్నారు. వర్షాకాలంలో రోడ్లపై పాములు, కీటకాలు తిరుగుతుండటంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు సమస్యను పట్టించుకోవడంలేదని ఆరోపించిన ప్రజలు, వెంటనే వీధిదీపాలను ఏర్పాటు చేసి గ్రామంలో సురక్షిత వాతావరణం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# కంటి సమస్యల కోసం ప్రత్యేక క్యాంప్

- సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసిన ఎంహెచ్ఓ డాక్టర్ రేఖ



**నార్సింగి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 17 నుంచి ఆగస్టు 2 వరకు "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రేఖ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18 గురువారం రోజున కంటి సమస్యలకు సంబంధించి కంటి సమస్యల నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణ లో క్యాంప్ నిర్వహించనున్నారని పేర్కొన్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వివిధ గ్రామాల ప్రజలు ఈ క్యాంపు ను సద్వినియోగ పరుచు కోవాలని డాక్టర్ రేఖ కోరారు.

# జాతీయ సమైక్య దినోత్సవం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** జాతీయ సమైక్య దినోత్సవాన్ని కొన్ని పార్టీలు విభజన, ద్వేషం కోసం ఉపయోగిస్తున్నాయని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ సమైక్య దినోత్సవం ప్రజలను విడదీయడం కోసం కాదు. కలసి ఉంచడం కోసం అందుకే దీన్ని మనం జాతీయ సమైక్యత దినోత్సవంగా పిలుస్తాం అన్నారు. రైతు బంధు, దళిత బంధు, మిషన్ భగీరథ, 24 గంటల విద్యుత్ ఇవ్వన్ని ప్రజలకు ఉపయోగపడుతున్నపుడు అదే నిజమైన సమైక్యత ఉత్సవం, కెసిఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ ఉంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, హకీమ్, డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ లు బుచ్చిరెడ్డి, విజేందర్ రెడి, నాయకులు డా.శ్రీహరి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండు, చింత సాయినాథ్, పట్టణ ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, విఠల్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు చీల మల్లన్న, కార్యదర్శి వీరేశం, మాజీ కౌన్సిలర్ లు విష్ణు, జలంధర్, యువత అధ్యక్షులు వాజిత్, పరుశురాం నాయక్, కో ఆప్షన్ షకీల్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# ప్రజా పాలన దినోత్సవం



**సదాశివపేట. సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సదాశివపేటలోని అగ్నిమాపక కేంద్రంలో స్టేషన్ ఆఫీసర్ బిక్షపతి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, రవికుమార్, రవీందర్ ,సాయి కుమార్, నరేష్ రెడ్డి, చైతన్యకుమార్, మారుతి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :**సంగారెడ్డి జిల్లా హెడ్ క్వార్టర్ లో బుధవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకల సందర్భంగా సంగారెడ్డిలో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవంలో మాస్టర్ మైండ్ ఈ టెక్నో హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు కనబర్చిన నృత్యాలకు ఆకర్షితులైన జిల్లా మంత్రి దామోదర రాజ నర్సింహా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా ప్రభుత్వ అధికారులు విద్యార్థిని, విద్యార్థులకు, వారి చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులు అదేవిధంగా స్కూల్ తరుపున మంత్రికి, కలెక్టర్ కి, ఎస్పీకి, జిల్లా ప్రభుత్వ యంత్రాంగ అధికారులకు ది మాస్టర్ మైండ్స్ ఈ టెక్నో స్కూల్ తరపున నవనీత సంతోష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం




**జహీరాబాద్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** భారతీయ జనతా పార్టీ కోహిర్ మండల పార్టీ కార్యాలయం లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు వైద్యనాథ్ ప్రధాన కార్యదర్శులు నాగరాజు, రామరాజు, సీనియర్ నాయకులు ఆంజనేయులు,శంకర్ రెడ్డి, నర్సింలు, వంశవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్, కృష్ణ, శంకర్, బిక్షపతి, నరేష్, మహేందర్ రెడ్డి, మల్లేష్, మహేందర్ రెడ్డి, గోపాల్ నాయకులు కార్యకర్తలు జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. మండల అధ్యక్షులు వైద్యనాథ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణకు స్వాతంత్రం రావడానికి నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సామాన్యులే తిరగబడ్డ రోజు, నిజాం పాలనకు చర్మ గీతం పాడిన రోజు, ఎందరో వీరులు వీర వనితలు తమ ప్రాణాలను అర్పించి పోరాట ఫలితమే ఈరోజు తెలంగాణ లో సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం జరుపుకుంటున్నాము. అదేవిధంగా మన ప్రియతమ నాయకులు మన దేశ ప్రధాని గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ బిజెపి పార్టీ కోహిర్ మండల పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకోవడం జరిగింది.

# సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే

- వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ బహిరంగ సభ
- సంగారెడ్డిలో భారీ బైక్ ర్యాలీ
- సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- నాటి పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరించిన బీజేపీ
- చుక్క రాములు




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్లు వక్రీకరిస్తున్నాయని, సాయిధ పోరాటానికి ఆర్ఎస్ఎస్, బిజెపిలకు సంబంధం ఏంటని, విమోచనం పేరిట చరిత్రను మోసం చేయడం సరికాదనీ సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. ఈరోజు సంగారెడ్డిలో వీర తెలంగాణ సాయుధ రహితంగా పోరాట వార్షికోత్సవం సందర్భంగా సిపిఎం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హైబీ నుండి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించచదం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రాఘవులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైజాం, బిజెపి విధానాలు ఒక్కటే... నైజాం వారసులమని ప్రకటిస్తే బీజేపీకి సరిపోతుందనీ, మతం పేరిట ప్రజలను చీల్చేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. నాడుబ్రిటిష్ వాళ్లకు తొత్తుగా పని చేసింది ఆర్ఎస్ఎస్ వాళ్లేనన్నారు. సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనన్నారు. ఈ పోరాటానికి ఏమాత్రం సంబంధంలేని బిజెపి దాని అనుబంధ సంస్థలు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను మార్చే కుట్ర చేస్తున్నారని అన్నారు. ప్రజల్లో మత ఉద్రేకాన్ని సృష్టించి తమ ఎజెండాను అమలు చేసుకునేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రజలందరూ మతోన్మాద భావజాలంతో ముందుకు వస్తున్న బిజెపి తప్పుడు ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నాడు తెలంగాణ ప్రాంతంలోదొరలు,జాగిర్దారులు,పటేల్ పట్వారిలు, ఈ ప్రాంత ప్రజలను దోచుకు తింటూ నాటి నైజాం రజాకారు మూకలతో కుమ్మక్కయ్యారని నాడు ప్రజలను పట్టిపీడిస్తూ పన్నులను వసూలు చేయడమే కాకుండా వారి చేత వెట్టిచాకిరి చేయించారని దోపిడీ పీడనలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచి దొరలు, జాగిర్దారులు, పటేల్,పట్వారిలకు, నైజాం రజాకార్ మూకలకు వ్యతిరేకంగా జరిపిన మహోన్నత పోరాటమే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని గుర్తు చేశారు. నాడు జరిగిన ఏ పోరాటంలో కూడా బిజెపి దాని అనుబంధం సంస్థలైన ఆర్ఎస్ఎస్ ఇతర సమస్యలు ఏ త్యాగం చేయలేదు అన్నారు. ఒక్క అమరవీరుడైన చరిత్ర ఆ పార్టీల్లో లేవన్నారు. ఆ పోరాటాన్ని గురించి మాట్లాడటం అంటే తెలంగాణ ప్రజలను మోసం చేయడమేనన్నారు. అమరవీరులను అవమానించడం అవుతుంది. ఏ మతానికి చెందిన భూస్వాములైన వారందరికీ కొమ్ముకాసారన్నారు. వారి ఆధిపత్యాన్ని రక్షించేందుకు, అన్ని మతాల రైతాంగాన్ని, పేదలను దోపిడీ చేశారు అన్నివేశారు అని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం హిందూ ముస్లిం మతాల తేడా లేకుండా ప్రజలంతా కలిసి పోరాడారని అన్నారు. ఆ ఉమ్మడి మతసామరస్య, వారసత్వాన్ని ఇప్పుడు బిజెపి తమ మతోన్మాద రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. ఈరోజు దేశాన్ని ఒక మతరాజ్యంగా మార్చేయాలన్న కుట్ర జరుగుతుందన్నారు. ఇప్పటివరకు తన ప్రయత్నాలకు లొంగని తెలంగాణ రాష్ట్రాన్ని మత వైశ్యమూల పేరుతో విషపూరితము చేసేందుకు తెలంగాణ సాయుధరహితంగా పోరాటాన్ని వాడుకునేందుకు మనం అనుమతించరాదని అన్నారు. వాస్తవానికి నైజాం ఆర్ఎస్ఎస్ కు అనేక విషయాలలో పోలిక ఉంది. జాతీయోద్యమాన్ని వ్యతిరేకించారు. వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం మూలంగానే నైజాం ప్రభుత్వ లొంగిపోయింది అన్నారు. ఇదే చారిత్రక వాస్తవం అన్నారు. అనేక విషయాల్లో ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ బిజెపి ప్రభుత్వం ఆనాడు నైజాం సర్కల్లో అమలు చేసిన అంశాలు అవే రూపంలో అనుసరిస్తుంది. ఆనాడు నిజం జమీందారులను రక్షిస్తే ఈనాడు బిజెపి పోరాటాల ద్వారా సాధించుకున్న భూములను రైతులను గుంజుకుని కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగిస్తుంది అన్నారు. కార్పొరేట్ భూస్వాములను సృష్టిస్తుందన్నారు. ఆనాడు నిజాం మాతృభాష అయిన తెలుగును అణచివేసి పర్షియన్, ఉర్దూ భాషను ప్రజలపై రుద్దితే ఇప్పుడు బిజెపి హిందీ సాంస్కృతి భాషను దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలపై రుద్దే ప్రయత్నం చేయడం దుర్మార్గమైన విషయం. నాటి నైజాం పాలనలో వెట్టి చాకిరి పేరుతో కష్టజీవులను బానిసలుగా బ్రతికారు. ఇప్పుడు బిజెపి పాలనలో మళ్ళీ కొత్త రూపాల్లో వెట్టి చాకిరి పరిస్థితులను కళ్ళ ముందు ఉంచుతుందన్నారు. 14 గంటల పని దినాలను సర్వత్ర అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుంది. కాంట్రాక్ట్ కార్మికులు, తాత్కాలిక పని అనే పేరుతో తీవ్ర శ్రమదోపిడికి పోనుకుంటుందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నాలుగు లేబర్ కోట్ల పేరుతో కార్పొరేట్ శక్తులకు వత్తాసు పలికే విధంగా చర్యలకు పోనుకుంటుందన్నారు. ఆర్ఎస్ఎస్, బిజెపిలో నిజాం సర్కారుకు వారసులుగా ప్రకటించుకుని సంబరాలు జరుపుకుంటే సరిగ్గా సరిపోతుందని, కానీ ఎలాంటి నైతిక హక్కులు లేకుండా లేనప్పటికీ ఈ సంస్థలు తెలంగాణ సాయుధ పోరాటాన్ని విమోచన దినంగా నిర్వహించడం సిగ్గుచేటని అన్నారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు మాట్లాడుతూ భూమి కోసం ,భుక్తి కోసం తెలంగాణ ప్రజల విముక్తి కోసం జరిగిన గెరిల్లా యుద్ధ చరిత్ర ను, నేడు కేంద్ర ప్రభుత్వ బిజేపీ పార్టీ వక్రీకరిస్తూ హిందూ ముస్లింల మధ్య జరిగిన పోరాటం గా నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని, చరిత్రను చదివితే, తిరగ వేస్తే అందరికి తెలుస్తుందని, మీరు నమ్మిస్తె నమ్మరని గుర్తుంచుకోవాలని అన్నారు, చరిత్ర ఒకరకంగా ఉన్నప్పుడు, మీ రాజకీయాల కోసం వేరేలా చిత్రీకరించే ప్రయత్నం చేస్తే ప్రజలు తిరగబడతారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ఆధ్వర్యంలో మరిన్ని బలమైన పోరాటాలు నిర్వహిస్తమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మల్లిఖార్జున్, సిపిఎం జీల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం, రాజయ్య, మాణిక్, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి, ప్రవీణ్ కుమార్, విద్యా సాగర్, నాగేశ్వర్ రావు, కృష్ణ, నాయకులు పాండురంగారెడ్డి, బాగారెడ్డి, వాజీద్ అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మానవుని వ్యక్తిత్వాన్ని మార్చగలిగే శక్తి పాటలకే





**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** ప్రముఖ కవి, పత్రికా రచయిత, విమర్శకుడు చౌదూరి నరసింహారావు మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్ది ఉత్తమునిగా మార్చగల శక్తి సాధనం పాటని, తల్లి జోలపాట నుండి దేశభక్తి గీతాల వరకు పాటలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని, మన దేశ స్వాతంత్ర సమరంలో దేశభక్తి గీతాలే ప్రధాన భూమికను వహించాయని, నేటి విద్యార్థులకు దేశభక్తి గీతాలను నేర్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, కొన్ని సేవా సంస్థలు ఆ బాధ్యతను తీసుకున్నాయని, ఇటువంటి దేశభక్తి గీతాల పోటీలను భారత్ వికాస్ పరిషత్ వంటి సంస్థలు చేపట్టడం ఎంతో అభినందనీయమని, అందునా జిజాబాయి బ్రాంచ్ లెవెల్ లో నేషనల్ గ్రూప్ సాంగ్స్ కాంపిటీషన్ నిర్వహించడం సంతోషించదగినదని ప్రముఖ కవి, పత్రికా రచయిత, విమర్శకుడు, సాహిత్య కళా భూషణ్ చౌదూరి నరసింహారావు అభిప్రాయపడ్డారు. మణికొండ న్యూ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం నాడు భారత్ వికాస్ పరిషత్ జిజాబాయి శాఖ ఏర్పాటు చేసిన బ్రాంచ్ లెవెల్ నేషనల్ గ్రూప్ సాంగ్స్ కాంపిటీషన్ లో విశిష్ట అతిథిగా పాల్గొని చౌదూరి నరసింహారావు కీలక ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమానికి బివిపి జిజాబాయి శాఖ అధ్యక్షుడు మాదిరెడ్డి పెంటారెడ్డి అధ్యక్షత వహించి మా బ్రాంచీలో నేషనల్ గ్రూప్ సాంగ్స్ కాంపిటీషన్ నిర్వహించుకోవడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మణికొండ మునిసిపాలిటీ ఎక్స్ చైర్మన్ కస్తూరి నరేంద్ర, ఎక్స్ వైస్ చైర్మన్ కె. నరేంద్ర రెడ్డి, బివిపి జిజాబాయి శాఖను, పోటీల్లో పాల్గొంటున్న వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులను అభినందించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న బివిపి ప్రాంత సంపర్క్ ప్రముఖ్ రఘు సతీష్ కుమార్ బ్రాంచి లెవెల్లో గెలుపొందిన వారు ప్రాంత లెవల్ కు అక్కడ గెలిస్తే నేషనల్ లెవెల్ కు పంపుతామని నేషనల్ లెవెల్ లో గెలిచిన వారికి విశేషమైన స్థాయిలో బహుమతి ఉంటుందని తెలిపారు. మరో అతిథి ప్రాంత ఎన్. జి. ఎస్. సి. కన్వీనర్ ఎన్. సదాశివరెడ్డి పోటీల నియమ నిబంధనలను విద్యార్థులకు న్యాయం నిర్ణయితలకు వివరించారు. మరొక గౌరవ అతిథి ప్రముఖ రచయిత, మెజీషియన్ చొక్కపు వెంకటరమణ ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన అందరినీ మంత్రముగ్ధులను చేసింది. విద్యార్థుల్లో ఉత్సాహాన్ని, ఉల్లాసాన్ని నింపింది. హిందీ-సంస్కృత గీతాల విభాగంలో మణికొండ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రథమ బహుమతి, కోకాపేట ఎం పి హెచ్ ఎస్ కు ద్వితీయ బహుమతి లభించాయి. రీజినల్ విభాగంలో నార్సింగ్ తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ కు ప్రథమ బహుమతి, కోకాపేట ఎంపీహెచ్ఎస్ కు ద్వితీయ బహుమతి లభించింది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రాంత స్థాయి పోటీలకు పంపుతామని జిజాబాయి శాఖ ఎన్జీఎస్సీ కన్వీనర్ కమల కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలుగు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన ఐదు ప్రైవేటు పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రోజంతా సాగిన కార్యక్రమంలో నిర్వాహకులు మధ్యాహ్నం అందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలు ఇచ్చారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన స్వాగత గీత నృత్యం అందరినీ ఆకట్టుకుంది. అతిథులకు నిర్వాహకులు జ్ఞాపిక, శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవికాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభూజి, సిహెచ్ వీరభద్రరావు, రామ్మూర్తి, జగన్నాథ్, సత్యనారాయణాచార్య, భాస్కర్, శ్రీనివాసరావు, మల్లేష్, ప్రాంత కార్యదర్శి శివరాంజీ, లక్ష్మణ్, ఇందిరా, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, బుజ్జయ్య, స్థానిక నాయకులు బీరప్ప, సిద్ధప్ప, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల తర్వాత ఒకే బండిపై కలిసి ప్రయాణించిన జగ్గారెడ్డి దంపతులు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** సంగారెడ్డి రాజకీయాల్లో జగ్గారెడ్డి అనే పేరు వినగానే వెంటనే ఒక ప్రత్యేకమైన ప్రజా ప్రతిరూపం గుర్తుకు వస్తుంది. తన ప్రజాభిమానానికి పేరుగాంచిన ఆయన, కఠినమైన రాజకీయ లాంఛనాలకు కట్టుబడి ఉండకుండా సాధారణ ప్రజలతో సులభంగా కలిసిపోవడం ద్వారా తన ప్రత్యేకతను చాటుకుంటూ ఆయన శైలి ఎల్లప్పుడూ ప్రజల హృదయాలను హత్తుకునేలా మసలుకుంటాడు. బుధవారం సంగారెడ్డి పట్టణంలో అరుదైన సన్నివేశంలో, జగ్గారెడ్డి తన భార్య టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలతో కలిసి స్థానిక చెరువులను పరిశీలించ డానికి స్కూటీ రైడ్‌కు బయలుదేరారు. అధికారిక వాహనాలు, కాన్వాయ్‌లను పక్కనపెట్టి, తన భార్యతో ఒకే ద్విచక్ర వాహనంపై ప్రయాణించడం ద్వారా, ఆయన సంగారెడ్డి ప్రజల మనసును గెలుచుకున్నారు. సంగారెడ్డి పట్టణంలోని చెరువుల సుందరరీకరణ పనులు పరిశీలనలో భాగంగా టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆయన సతీమణి టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ఒకే స్కూటీపై వెళ్లారు. కంది కిసాన్ చెరువు తోపాటు, చిమ్నాపూర్ చెరువు, దేవుని చెరువులను పరిశీలించారు. కంది నుంచి సంగారెడ్డి వరకు ఐబీ వరకు భర్త జగ్గారెడ్డి స్కూటీ నడిపిస్తుంటే వెనకాల కూర్చున్న నిర్మల నవ్వుతూ ముచ్చట్లు పెట్టారు. ఆ స్కూటీ వెనకాలే పార్టీ నాయకులు, అధికారులు ముందుకు సాగారు. పట్టణ ప్రజలు ఆకస్మిక ప్రయాణాన్ని ఆసక్తిగా తిలకించారు. 40 ఏళ్ల తర్వాత ఇలా ఒకే బండిపై కలిసి ప్రయాణించడం ఎంతో మధురానుభూతిని మిగిల్చిందంటూ జగ్గారెడ్డి దంపతులు మురిసిపోయారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు అక్షయ ఎంపిక




**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** మెదక్ స్టేడియంలో పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 14 న నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి 14 సంవత్సరాల లోపు బాల బాలికలకు కరాటే పోటీలు అట్టహాసంగా జరిగాయని ఎస్జీఎఫ్ కార్యదర్శి నాగరాజు తెలియజేశారు. ఇందులో మెదక్ సిద్దిపేట సంగారెడ్డి జిల్లాల నుండి 85 మంది బాలురు 75 మంది బాలికలు మొత్తం 160 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన 11 మంది బాలికలు పదిమంది బాలురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ కరాటే పోటీలలో సదాశివపేట కాకతీయ స్కూల్ 7 తరగతికి చెందిన విద్యార్థిని అక్షయ ఈ నెల 14 న మెదక్ పట్టణంలో జరిగిన ఎస్జీఎఫ్ సెలక్షన్ లో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి సెలక్ట్ కావడం జరిందని కరాటే మాస్టర్ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా అక్షయకు పలువురు ప్రముఖులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విశ్వకర్మ జయంతి మహోత్సవం

- పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ రెడ్డి



**అమీన్ పూర్ సెప్టెంబర్ 17 (సిరిన్యూస్) :** బీహెచ్ఈఎల్ టౌన్షిప్ లోని విశ్వకర్మ దేవాలయం ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవాలు ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్,ఆదర్శ్ రెడ్డి, భారతినగర్ 111 డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తెల్లపూర్‌లోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడు సృష్టికర్తగ, శిల్పకళ, వాస్తు శాస్త్రం, యంత్రాంగాల సృష్టికి ప్రతీకగ భావించబడతారని తెలిపారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో విశ్వకర్మ జయంతి సందర్భంగ దేశ వ్యాప్తంగా శిల్పులు, వృత్తిదారులు, కర్మచారులు, కార్మిక వర్గం ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగ సమాజంలో ఉన్న ప్రతి వృత్తిదారునికి, కర్మచారులకు గౌరవం, ప్రోత్సాహం అందించడం అవసరమని, వారందరూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, విశ్వకర్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ విమోచన దినోత్సవం

- జాతీయ జెండాను ఎగరవేసిన బీజేపీ నాయకులు

**గుమ్మడిదల రూరల్ , సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆవరణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశానికి ఆగస్టు 15, 1947న స్వాతంత్రం వస్తే తెలంగాణ రాష్ట్రానికి 17 సెప్టెంబర్ 1948న స్వాతంత్రం వచ్చింది.. ఆనాటి కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నిజాం నవాబ్ నిజాం ప్రభుత్వం నుండి తెలంగాణకు విముక్తి కలిగించి భారతదేశంలో విలీనం చేశారు గత 25 సంవత్సరాల నుండి బిజెపి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని పోరాడింది.. కానీ నేడు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడం జరుగుతుందన్నారు



### ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

గుమ్మడిదల మండలంలోని చత్రపతి శివాజీ ఆవరణంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు అన్నారం గ్రామంలో గల ప్రకృతి నివాస్ రిసార్ట్ విశాల్ ప్రాజెక్టులో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సార సృజనలక్ష్మి ఆధ్వర్యంలో అన్నారం గుమ్మడిదల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పట్టణ ఆర్ఎస్ఎస్ వక్త గోవర్ధన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పలుగు గోవర్ధన్ రెడ్డి చింతల యాదగిరి ముదిరాజ్ అన్నారం మాజీ పంచాయతీ సభ్యులు నీనాగో స్వామి మండల ప్రధాన కార్యదర్శి రాజు మండల సీనియర్ నాయకులు ఇంద్రసేనారెడ్డి మాజీ అధ్యక్షులు బజరంగ్‌ళ్ మండల అధ్యక్షులు పంకజ్రొక్కడే బీజేవైఎం యువమోర్చా మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి మాజీ ప్రధాన కార్యదర్శి బిచ్చగారి రామ్ రెడ్డి మండల పదాధికారుల సెక్రటరీ ముత్యాల గౌడ్ కోశాధికారి రాజశేఖర్ ఉపాధ్యక్షులు సంజీవ నల్లవల్లి శేఖర్ మాజీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు భాస్కర్ గౌడ్ భూత్ అధ్యక్షులు తాళ్ల నరసింహ దర్గా స్వామి శివరాత్రి రాజు రాయి రాజశేఖర్ రెడ్డి ప్రకృతి నివాస్ సీనియర్ సిటిజన్స్ అన్నారం భూత్ కమిటీ సభ్యురాలు అనిత పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



- తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి
- సంక్షేమ పాలన వివరిస్తూ ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహణ

**గుమ్మడిదల రూరల్ , సెప్టెంబర్ 17 ( సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పాలన వివరిస్తూ ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో బుధవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి సీట్లు పంపిణీ చేశారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఉమాదేవి తహశీల్దార్ కార్యాలయంలో పరమేశం పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ దశరథ్ వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వ ఆవరణంలో జాతీయ జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పరమేశం మున్సిపాలిటీ కమిషనర్ దశరథ్ ఎంపీడీవో ఉమాదేవి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాజీ ఎంపీటీసీలు నాగేందర్ గోవర్దన్ గౌడ్ మాజీ సర్పంచ్లు చిమ్ముల నరసింహారెడ్డి తులసి దాస్ ఉప సర్పంచ్ మొగులయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహారావు వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు ఉప సర్పంచ్లు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఎమ్మెల్యే జీఎంఆర్

- వేడుకలు నిర్వహించ వద్దని కార్యకర్తలకు అభిమానులకు విజ్ఞప్తి
- నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ భగవంతుడిని ప్రార్థించండి
- పుట్టిన రోజున సన్నిహితులతో కలిసి తిరుమల పర్యటన

**పటాన్ చెరు, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** ఈ ఏడాది తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడంలేదని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తన పెద్ద కుమారుడు దివంగత గూడెం విష్ణువర్ధన్ రెడ్డి మరణం అనంతరం పుట్టినరోజు వేడుకలు నిర్వహించు కోవద్దని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 19న ఎమ్మెల్యే జిఎంఆర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు, కార్యకర్తలు నియోజకవర్గం ఘనంగా నిర్వహిస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయవద్దని కోరారు. కుల మతాలకు అతీతంగా.. నియోజకవర్గ అభివృద్ధి కోసం భగవంతుని ప్రార్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తన పుట్టినరోజున సన్నిహితులతో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజల అభిమానం, ఆప్యాయత, ఆశీర్వాదాలు ఎల్లప్పుడు తనపై ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# ధర్నాను విజయవంతం చేయండి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** అక్టోబర్ నెల 11 న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ దగ్గర ఎస్సిఎస్ టేట్ జాక్ ఆధ్వర్యంలో అడుక్యేసి రద్దు కొరకు నిర్వహించె ధర్నాను విజయవంతం చేయాలనీ జహీరాబాద్ లో అన్ని ఉద్యోగ ఉపాధ్యాయులతో సన్నాహక సమావేశం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జహీరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కొరకు ఉద్యమించాల్సిన సమయం వచ్చింది. అలాగే జహీరాబాద్ నుండి పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు కదిలి మహా ధర్నాను విజయవంతం చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పవార్ హీరాలల్ మాట్లాడుతూ అందరి సహకారంతో అడుక్యేసి ని రద్దు చేసుకుం టామని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చవాన్ సుభాన్ సింగ్ మాట్లాడుతూ గత పదేండ్ల నుండి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యల కొరకు పోరాటం చేస్తున్న మన్నారు. అడుక్యేసి వల్ల పదోన్నతులలో తీవ్ర



మైన అన్యాయం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుర్రి చంద్రశేఖర్, నిమ్మల కిష్టయ్య, రాష్ట్ర కార్యదర్శి అమృత్, పిఆర్టియు సీనియర్ నాయకులు వరాలు, టిబిఈఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసిరామ్ రాథోడ్, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు సుధాకర్, టి బి ఈ ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌహన్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి వసంత్ కుమార్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, జహీరాబాద్ మండల అధ్యక్షులు దేవిసింగ్, మొగుడంపల్లి మండల ప్రధాన కార్యదర్శి యేసయ్య,ఝరాసంగం మండల అధ్యక్షులు పాండు, భాగయ్య, ఆనంద్, తుకారాం, స్వామిదాస్, శివకుమార్ శివశేఖర్, వెంకటేశ్వర్లు, దల్సింగ్, హీరాలల్, జైసింగ్, సంగయ్య, ఇమ్మానుయేల్, రాజేంద్ర ప్రసాద్, హీరాలల్ చౌహన్ దయాకర్, విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిజిహెచ్ఎం నగేష్ ను సన్మానం చేయడం జరిగింది.

# విద్యార్థులకు ట్రాక్ సూట్, షూ పంపిణీ



**సదాశివపేట. సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాల మాలపహాడ్ లో విద్యార్థులకు ఎం.రవీందర్ రెడ్డి అండ్ ఫ్రెండ్స్ ట్రస్ట్ తరఫున ట్రాక్ సూట్, షూ పంపిణీ చేయడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోపరుచుకొని విద్యార్థులు కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యురాలు సుమలత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా తమ జీవితంలో ఇతరులకు సహాయం చేసే అవకాశం కలిగించాలని, ఆ భగవంతుని ప్రార్థించాలని విద్యార్థులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండేందుకు తమ ట్రస్ట్ సహాయం చేస్తుందని తెలియజేశారు. మన సదాశిపేట మండలంలో ఎన్నో పాఠశాలకు డ్యూయల్ డెస్క్, సివిల్ వర్క్స్, వాటర్ ప్లాంట్స్ మొదలగు అవసరాలను తమ ట్రస్ట్ ద్వారా అందించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం మహేష్, ఉపాధ్యాయులు విజయరావుష్, అక్బర్, సిఆర్పిలు మల్లేశం, రాజేశ్వర్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు కట్టుబడి ఉన్నాం

- మౌలిక వసతుల కల్పనకు కృషి
- జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 17 (సిరిన్యూస్) :** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ ఐ జీ కాలనీ, మ్యాక్ సొసైటీ కాలనీలలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ సిద్ధు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు కట్టుబడి ఉన్నామని, ప్రతి కాలనీలో ప్రజావసరాలను దృష్టిలో ఉంచుకొని మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగ ఎల్ ఐ జీ కాలనీలో పారిశుధ్యం, మురుగునీటి పనులు త్వరగ పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా సమస్యను పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మ్యాక్ సొసైటీ కాలనీలో జరుగుతున్న డివైడర్ పనులు, ఈఎస్ఈ ఆసుపత్రి రోడ్‌లో చైన్ లింక్ మెష్ పనులను పర్యవేక్షించారు. కొత్త ప్రతిపాదనలు అవసరమున్న చోట వెంటనే పంపాలని, ఎల్ ఐ జీ కాలనీలో సిసి రోడ్లు, మ్యాక్ సొసైటీ కాలనీలో అంతర్గత మురుగు కాలువల పనుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని తెలిపారు. ఇంజనీరింగ్ విభాగం డి.ఈ దేవేందర్, ఏ.ఈ ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.



# ఊరేళ్లే వారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి



- ప్రచారరథాన్ని ప్రారంభించిన ఇన్స్పెక్టర్ నరేష్

**అమీన్ పూర్, సెప్టెంబర్ 17 (సిరిన్యూస్):** అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు నివారించేందుకు సంగారెడ్డి జిల్లా ఎస్ పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు దసర పండగ సందర్భంగా సొంత గ్రామాలకు వెళ్తున్న ప్రజలకు కొన్ని ప్రత్యేకమైన సూచనలు చేయడం జరిగింది, దీనిలో భాగంగా ప్రత్యేకమైన సూచనలు చేసే ఒక ప్రచార రథాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు కొన్ని సూచనలు చేషారు, దసరా పండుగ సందర్భంగ ఊరికి వెళ్లేవారు తమ అడ్రస్, ఫోన్ నెంబర్ ను స్థానిక పోలీస్ స్టేషన్లో తెలుపాలని, ఇంటికి తాళాలు వేసి అట్టి తాళాలను పూలకుండీలలో, చెప్పుల ర్యాకర్స్ ల, డోర్ మాట్స్ కింద పెట్టకుండ వెంట తీసుకెళ్లాలని సూచించారు, తమ వాహనాలను రోడ్డు బయట కాకుండా ఇంటి ఆవరణలో పార్కింగ్ చేసి వెళ్లాలని, ఇంటికి పనిమనిషి ఉంటే రోజు వాకిలి ఊడ్చి ముగ్గు పెట్టమని చెప్పాలని, ఇంటి తలుపుకు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, ఇంటి పరిసరాల ప్రాంతంలో ఉన్న సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు చూసుకుంటూ ఉండాలని, ఊరు వెళ్తున్న విషయాన్ని మీకు నమ్మకమైన వ్యక్తులకు చెప్పి నిఘ ఉంచేలా చర్యలు తీసుకోవాలని, పరిసర ప్రాంతాల్లో కొత్త వ్యక్తుల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే 100 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సలహాలను సూచనలు పాటిస్తూ దొంగతనాలను అరికట్టే విధంగ పోలీసు వారికి సహకరించాలని కోరారు, ఈ కార్యక్రమంలో స్టేషన్ పరిధిలోని పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎట్టకేలకు గురుకులం ప్రిన్సిపల్ బదిలీ

- హర్షం వ్యక్తంచేసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్లోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకులం ప్రిన్సిపల్ శ్రీనివాస్ నాయక్ ఎట్టకేలకు బదిలీ అయ్యారు. ప్రిన్సిపల్గా శ్రీనివాస్ నాయక్ బాధ్యతలు చేపట్టిన అనంతరం పాఠశాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంకు తోడు ఇటీవల విద్యార్థులు గజ్జి, తామరతో సతమతమయ్యారు. ఈ విషయాలు సిరి పత్రికల్లో రావడంతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పాఠశాలను తనిఖీ చేసి గురుకులం నిర్వహణ తీరుపై, ప్రిన్సిపల్ వ్యవహార శైలిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ సెక్రెటరరీ తిరుపతి, ఆర్సీవో గౌతమిరెడ్డిలు విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక పంపారు. దీంతో ప్రిన్సిపల్ను జూబ్లిహిల్స్ పాఠశాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జేఎల్గా విధులు నిర్వర్తిస్తున్న ప్రతిభకు ఇన్చార్జ్ బాధ్యలు అప్పగించారు. గురుకులం ప్రిన్సిపల్ బదిలీ పట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

# నారాయణఖేడ్ పట్టణంలో రోడ్డుపైన వరినాట్లు



**నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న నారాయణఖేడ్ పట్టణంలో మాత్రం రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. కనీసం మరమ్మత్తులు చేస్తే నైనా కొంత బాగుంటుందని వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు.నారాయణఖేడ్ బైపాస్ రోడ్ లో గుంతలు పడి ఇటీవల కురిసిన వర్షాలకు నీరు ఆగి పట్టణ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని రోడ్డు పైన వరి నాట్లు వేసి నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్ మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లాయక్, గోపాల్,మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, ఖేడ్ మండల పార్టీఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మాజీ సర్పంచ్లు సంగప్ప, సంజీవ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు మాల్గొండ, బషీర్, విఠల్,రాజు ముదిరాజ్, నర్సింలు, తదితరులు ఉన్నారు.

# మల్కాపూర్లో ప్రజాపాలన దినోత్సవం



**కొండాపూర్, సెప్టెంబర్ 17(సిరి న్యూస్) :** కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాపూర్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘువీర్ గౌడ్, మాజీ పిఎస్సి చైర్మన్ ఆకుల పవన్, జొన్న గారి ప్రవీణ్ కుమార్, నీరడి ఆంజనేయులు, డప్పు అంతయ్య, పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**కొండాపూర్, సెప్టెంబర్ 17(సిరి న్యూస్) :** కొండాపూర్ మండల్ మల్కాపూర్ ఉపాధ్యాయురాలు మహేశ్వరికి కొండాపూర్ మండల్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానోస్తవ కార్యక్రమం రైతు వేదిక లో ఎంపీడీవో, ఎంఈఓ మరియు ప్రధానోపాధ్యాయుల పాల్గొన్నారు. తాను చదువుకున్న స్కూల్లో తనకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని తెలియ జేసింది.

# ఐఐటీ చుక్కా రామయ్య ఇష్టా విద్యాసంస్థలు



**అమీన్ పూర్, సెప్టెంబర్ 17 (సిరిన్యూస్):** ఐఐటి చుక్కా రామయ్య గారి ఇష్టా విద్యాసంస్థలు 13వ వసంతం పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఇష్టా విద్యాసంస్థలు బీరంగూడ బ్రాంచ్ లో అమేధ ఆసుపత్రి యాజమాన్యం కలిసి ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ఇష్టా విద్యాసంస్థల సిబ్బంది రక్తదానం చేశారు, ఈ కార్యక్రమానికి అమేధ హాస్పిటల్ డాక్టర్ రాజేంద్ర ముఖ్య అతిథిగా విచ్చేసి రక్తదాన శిబిరం ప్రారంభించారు.ఈ సందర్భంగ డాక్టర్ రాజేంద్ర మాట్లాడుతూ ఇష్టా విద్యాసంస్థలు 14వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగ విద్యాసంస్థల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం చాలా మంచి విషయం అని తెలిపారు. సందర్భంగ ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ కార్తీక్ కోట మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా ఇష్టా విద్యాసంస్థలు వేలాది మంది విద్యార్థులకు విద్యను అందిస్తుందని, అందుబాటులోనికి 30 మంది విద్యార్థులతో ఒక బ్రాంచ్ తో మొదలైన ఇష్టా విద్యాసంస్థలు ఈరోజు ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో 10 బ్రాంచ్ లు పైగా విస్తరించి నాణ్యత మైన విద్యను అందించడం చాలా గర్వంగ ఉందని,మా విద్యాసంస్థలు ఈ స్థాయిలో ఉండేలా మమ్మల్ని నమ్మిన మా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ముఖ్యంగా మా అధ్యాపక బృందానికి మరియు ప్రత్యక్షంగా పరోక్షంగా మా విద్యాసంస్థకు ఆదరించిన టువంటి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఇష్టా విద్యాసంస్థల డైరెక్టర్ కె వినోద్ కుమార్ మరియు అకాడమిక్ ప్రేమ్ కుమార్ గారు 13 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ తులసి, వైస్ ప్రిన్సిపల్ పవన్ కుమార్, పటేల్ గూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ రజిత, వైస్ ప్రిన్సిపల్ విజయ్ భాస్కర్ రెడ్డి, సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపల్ డాక్టర్ రవికిరణ్ రెడ్డి, విద్యాసంస్థల ఫిజికల్ డైరెక్టర్ డి రమేష్ మరియు వెంకటరెడ్డి అడ్మిన్ వర్ష, హెచ్ ఓ డి వినోద్ కుమార్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు సెయింట్ ఆంథోనీ హై విద్యార్థి ఎంపిక



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** జిల్లా స్థాయి సైన్స్ సెమినార్, సంగారెడ్డి జిల్లాలో జిల్లా సైన్స్ కేంద్రం లో అంశం క్వాంటం యుగం ప్రారంభం -అవకాశం, సవాళ్లు అనే అంశం పై మాట్లాడి సంగారెడ్డి జిల్లా నుండి మొదటి స్థానం పొందిన సంగారెడ్డి పట్టణంలో గల సెయింట్ ఆంథోనీ హైస్కూల్, శాంతినగర్ పాఠశాల విద్యార్థిని వేదశ్రీ రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ ఎంపీక కావడం జరిగింది .మీరు రాష్ట్రస్థాయిలో సెప్టెంబర్ 18 జరిగే ఎస్ సి ఈ ఆర్ టి నందు సెమినార్ లో పాల్గొంటారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థికి పాఠశాల యాజమాన్యానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి పి.సిద్దారెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేశం, అనిల్ కుమార్ అభినందనలు తెలియజేయడం జరిగింది.

# రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు



- ఖేడ్,ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** సీఆర్ఐఎఫ్ ద్వారా రూ.20కోట్లు మంజూరు. హ్యామ్ కింద రూ.300కోట్లతో ప్రతిపాదనలు తండాల రహదారులకు నిధులు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే డా.సంజీవరెడ్డి తెలిపారు. ఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.. సెంట్రల్ రిజర్వు ఇన్‌ఫ్రాస్ట్రక్షర్ ఫండ్స్ (సీఆర్ఐఎఫ్) నిధులు రూ.20కోట్లతో ఎన్‌హెచ్ 161బీ అనుసంధానంతో మూడు గుంటల నుంచి వయా సంజీవన్‌రావుపేట్, కద్పల్, సిర్గాపూర్, చాప్టా(కె) క్రాస్‌రోడ్డు వరకు రహదారి అభివృద్ధికి నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. తన ప్రతిపాదన మేరకు రాష్ట్ర మంత్రి కోమ్టిరెడ్డి వెంకట్‌రెడ్డి కృషితో కేంద్ర మంత్రి నితిన్ గడ్కారి ఈ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. రహదారి కోసం మంత్రితో కలిసి స్వయంగా కేంద్ర మంత్రి వద్దకు వెళ్ళి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు అనుసంధానిస్తూ నాలుగు రోడ్లకు ప్రతిపాదించినట్లు తెలిపారు. హ్యామ్‌కింద రూ.300 కోట్లతో రహదారులకోసం ప్రదిపాదించినట్లు తెలిపారు. బోర్గి, చౌకాన్‌పల్లి, కంగ్టి, ఖేడ్, రాయిపల్లి బీటీ రెన్యూవల్ ప్రతిపాదించామన్నారు. రూ.5కోట్లతో ఎన్‌జీ హుక్రాన రహదారి నిర్మాణం, వాసర్, కరస్‌గుత్తి ఎరక్‌పల్లి రూ.5కోట్లు, రూప్లా తండా నుంచి లచ్చు తండాకు రూ.4.50కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఎస్టీ హ్యాబిటేషన్ కింద కొండానాయక్ తండా రూ.2.20కోట్లు, ఎకరన్‌పల్లి నుంచి హనుమాన్ తండా రూ.1.10కోట్లు, లక్యానాయక్ తండాకు రూ.1.75కోట్లతో రహదారులను బీటీ రెన్యూవల్ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యాదవరెడ్డి, నర్సింహులు, రమేష్ చౌహాన్ పాల్గొన్నారు.

# 15 చెరువుల బ్యూటిఫికేషన్‌కు 3వేల కోట్లతో ప్రతిపాదనలు

- 30 కిలోమీటర్లు బైక్ పై తిరుగుతూ పరిశీలించిన జగ్గారెడ్డి దంపతులు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** సంగారెడ్డి ఐఐటి, పట్టణంలో హెచ్ఎండీఏ పరిధిలోని 15 చెరువులను 2500 కోట్ల తో బండ్స్ బ్యుటీఫికేశన్ చేయాలని కోరుతూ బైక్ పై 30 కిలోమీటర్లు తిరుగుతూ పరిశీలించారు. చెరువుల ను అభివృద్ధి చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్న జగ్గారెడ్డి అన్నారు. హెచ్ఎండీఏ పరిధిలోని 15 చెరువుల బ్యూటిఫికేషన్ కోసం రూ. 3వేల కోట్లతో ప్రతిపాదనలు, డీపీఆర్ సిద్ధం చేయాలని హెచ్ఎండీఏ నుంచి వచ్చిన లేఖ, హెచ్ఎండీఏ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు, కన్సల్టెన్సీ ప్రతినిధులతో కలిసి కలిసి చెరువులను పరిశీలిస్తూ చెరువు వారీగా సూచనలు చేసారు. ప్రతి చెరువుకు 25 మీటర్ల చొప్పున కట్ట వెడల్పు చేయడం, నెక్లెస్ రోడ్డు, వాకింగ్ ట్రాక్, బతుకమ్మ ఘాట్, దోబీగాట్, వినాయక నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు, బోటింగ్, లైటింగ్, పిల్లలు ఆడుకునేలా పార్క్ అందుబాటులోకి తేవాలని జగ్గారెడ్డి సూచించారు. సీఎం పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి సంగారెడ్డికి వచ్చి ఈ పనులన్నింటికీ శంకుస్థాపన చేస్తారని నిర్మల జగ్గారెడ్డి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కంది మండలం కంది గ్రామంలోని కిసాన్ సాగర్ చెరువు, దేవుని చెరువులను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి టిజిఐఐసి ఛైర్మన్ నిర్మల, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి పరిశీలించారు.

# పత్తి కొనుగోలుపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** 2025-26 సీజన్ పత్తి కొనుగోలు, సంబంధించి బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, సంబంధిత మిల్లర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 సీజన్ జిల్లా వ్యాప్తంగా 3,48,775ఎకరాల్లో పత్తి సాగు చేయగా 2,79,020 మెట్రిక్ టన్నులు దిగుబడి అంచనా వేయడం జరిగిందని. ఇందుకు తగ్గట్టు గా సజావుగా కొనుగోలు జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తి కొనుగోలు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఆరు మార్కెటింగ్ యార్డులపరిధిలో 24 జిన్నింగ్ మిల్లుల నుండి, సి.సి.ఐ. ద్వారా ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం కొనుగోలు ప్రారంభమయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు . సీసీఐకి పత్తి అమ్ముకోవాలంటే ఆధార్ ప్రామాణికత అనేది తప్పనిసరి అని. పత్తి కొనుగోలు చెల్లింపులను ఆధార్ తో అనుసంధానం అయిన బ్యాంకు ఖాతాలో మాత్రమే జమ చేయడం జరుగుతుందని. జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులను తనిఖీ చేసి సరిగా ఉండేలా చూడమని కలెక్టర్ ఆదేశించారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు జిన్నింగ్ మిల్లులలో తనిఖీలు నిర్వహించి నిర్వహించాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జీన్నింగ్ మిల్లుల యాజమాన్యం సరైన జాగ్రత్తలు తీసుకునేలా అగ్నిమాపక శాఖ అధికారి విజిట్ చేసి సూచనలు చేయాలన్నారు.జిన్నింగ్ మిల్లులలో రైతులకు కనీస మౌలిక వసతులైన తాగునీరు, నీడ వంటి సదుపాయాలను కచ్చితంగా కల్పించాలని ఆదేశించారు.జిన్నింగ్ మిల్లులలో కొనుగోలు జరిపేటప్పుడు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమబద్ధీకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా మార్కెటింగ్ అధికారి రషీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివ ప్రసాద్, అగ్నిమాపకశాఖ అధికారులు, జిల్లా రవాణా శాఖ అధికారులు, జీన్నింగ్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

# భవిత కళాశాలలో వ్యక్తిత్వ వికాస సదస్సు



**సదాశివపేట. సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** భవిత జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాస సదస్సు కళాశాల కరస్పాండెంట్ బాలరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా నెమలికొండ వేణుమాధవ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులతో పాటు గురువులకు కూడా కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. అనంతరం కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ నెమలికొండ వేణుమాధవ్ తండ్రి తనకు గురువులని, వరదాచార్యుల శిష్యులు కావడం తనది ఎంతో అదృష్టం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల యాజమాన్యం సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన వేడుకలు



**అందోల్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ప్రజాపాలన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోల్ -జోగిపేట మున్సిపల్ కార్యాలయ ప్రాంగణం లో జాతీయ జెండా ను కమిషనర్ రవీందర్ ఆవిష్కరించారు. ప్రజలందరికీ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు కమిషనర్ రవీందర్ తెలియజేశాడు. ఈ కార్యక్రమము లో కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, ఆర్ ఐ నారాయణ, లక్ష్మీనారాయణ, ఆశ వర్కర్లు, మోప్మా అర్పిలు, మాజీ కౌన్సిలర్లు, చైర్మన్లు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్ హోమియోపతి వైద్య శిబిరం




**ఆందోల్ సెప్టెంబర్ 17 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం ఆందోల్ మండల్ ఆల్మాయిపేట గ్రామంలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఆయుష్ శాఖ హైదరాబాదు నుండి హోమియోపతి వైద్య కళాశాల బృందం క్యాంపు నిర్వహించారు. పారామెడికల్ క్యాంపు లో భాగంగా ఓ పి డి రక్త పరీక్షలు హెచ్ బి పి పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రక్తహీనత పోషకాహార లోపం వ్యక్తిగత పరిశుభ్రత గురించి విద్యార్థులకు అవగాహన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ శాఖ డైరెక్టర్ డాక్టర్ శ్రీకాంత్ బాబు, రాష్ట్ర నోడల్ అధికారి లింగరాజు, డాక్టర్ రవి నాయక్, డాక్టర్ రజిని, డాక్టర్ నందకిషోర్, డాక్టర్ సీత, డాక్టర్ సంగీత, డాక్టర్ బాజీ, క్యాంపు ఇన్చార్జి నర్మదాసిండే, ఏఎంసి డైరెక్టర్ పెద్దగొల్ల అశోక్, ఎం పి ఓ సోమనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి హుస్సేన్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన సబ్ కలెక్టర్ ఐఏఎస్ ఎన్ ఉమా హారతి. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా స్వతంత్ర సమర యోధులకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు ప్రజాప్రతినిధులకు అధికారులకు నియోజకవర్గ ప్రజలకు ప్రజా పరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో , ఆర్ఐ ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ దశమి వరకు గృహ ప్రవేశాలు జరుపుకోవాలి



- విభిన్న మతాల కలయిక మన రాష్ట్రం
- ఎంపీడీఓ




నార్సింగి, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) : ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్త ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయం తో పాటు నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీఓ ఆనంద్, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బీమరి సృజన, రైతు వేదిక లో వ్యవసాయ విస్తరణ అధికారి విజ్యంభణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రవికుమార్, ఐకేపీ భవనం లో మండల సమైఖ్య అధ్యక్షురాలు అనిత, శేరిపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లలో ప్రధాన ఉపాధ్యాయులు, మండల పరిధి గ్రామాల లోని పంచాయితీ కార్యాల యాలలో కార్యదర్శులు జాతీయ జెండా ను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆనంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విభిన్న మతాలు కులాలు కలిసి ఉంటాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎందరో అమరుల త్యాగ ఫలితాల వల్ల రాష్ట్రం సిద్దించింది అని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం లో పట్టణ కేంద్రంలో 90 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగు తుందని, నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, విజయదశమి పండుగ వరకు గృహ ప్రవేశాలు చేసుకోవాలని కోరారు. ఇళ్లు మంజూరు అయిన కొందరు ఇంకా నిర్మాణం మొదలు పెట్టలేదని వారు ఇంటి నిర్మాణాలు త్వరగా మొదలు పెట్టాలని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు.

# పుట్టకోట ఎంపీపీఎస్ స్కూల్లో ప్రజా పరిపాలన దినోత్సవం



తూప్రాన్, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) : తెలంగాణ ప్రజాపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశానుసారం ఎం.పీ.పీ.ఎస్ తూప్రాన్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పట్లూరి లక్ష్మణ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు వియోచన దినోత్సవము అంటే ఏమిటి ?ఈ వియోచన దినోత్సవము గురించి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎంఈఓ పర్వతి సత్యనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు ఎం.ఐ.ఎస్ స్వామి, సి.ఆర్.పి లు రమేష్, కన్యాలాల్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



వెల్దుర్తి సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) : వెల్దుర్తి మండలంలో ప్రభుత్వ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఉమాదేవి, తహసిల్దార్ కార్యాలయంలో బాలలక్ష్మి, గ్రామపంచాయతీ కార్యాలయంలో బలరాం రెడ్డి, లు జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఆర్ఐ నర్సింగరావు, అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం



కౌడిపల్లి సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) : తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని మండల కేంద్రమైన కౌడిపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకొని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ మురళి , ఎం ఆర్ సి వద్ద ఎంఈఓ బాలరాజ్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి, పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద పిఆర్ డిప్యూటీ ఈ ఈ అమరేశ్వర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధాన ఉపాధ్యాయురాలు లలితాదేవి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల వ్యాప్తంగా పాఠశాలల వద్ద ప్రధాన ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు, పంచాయతీ సెక్రటరీలు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మాజీ సర్పంచ్ వేంకటేశ్వర రెడ్డి, పిఏసీఎస్ సొసైటీ వైస్ ఛైర్మన్ చిలుముల చిన్నం రెడ్డి, గౌడజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్ , ముదిరాజ్ సంగం మండల అధ్యక్షుడు మటూరి శాకయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా , మాక్సుల్ ,పాషా,వెంకటేశం, మాజీ ఏఎంసి చైర్మన్ జగన్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం




చేగుంట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :చేగుంట మండలం ఉన్న గ్రామాలలో గ్రామ పంచాయతీ, ప్రభుత్వ కార్యాలయం వద్ద ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు కష్టపడి ప్రాణాలు త్యాగాలు చేసి 1957 ఝాన్సీ లక్ష్మీబాయి, సిపాయిల తిరుగుబాటులో మొదలై 1947 ఆగస్టు 15 వరకు ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి మనకు స్వాతంత్రం తెచ్చి పెట్టినారు. ఈ హైదరాబాద్ను మన భారతదేశంలో కలుపుకోమని అప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ సుమారు 25వేల పొలారా మిలిటరీ బలగాలతో వచ్చి హైదరాబాద్ చుట్టూ నిజాం నవాబ్ ను సరెండ్ చేసి,ఆయనను పెరేడ్ గ్రౌండ్ కి పిలిచి ఆల్ ఇండియా రేడియోలో మాట్లాడి ఒప్పించినారు. 17 సెప్టెంబర్ 1948లో సర్దార్ వల్లభాయ్ పటేల్ మన తెలంగాణను నవాబుల నుండి బ్రిటీష్ పాలన విముక్తి కలిగించినారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవం




శివ్వంపేట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) : శివంపేట మండల వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మండల లోని వివిధ ప్రభుత్వ, కార్యాలయంల వద్ద ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయా శాఖల అధికారులు జాతీయ జెండానుఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, రక్షకభట నిలయంలో ఎస్సై మధుకర్ రెడ్డి, పిఏసిఎస్ కార్యాలయం వద్ద పిఏసిఎస్ సీఈవో మధు, గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద గ్రామ కార్యదర్శులు, వివిధ కార్యాలయంల వద్ద వివిధ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.

# తూప్రాన్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



- విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికులకు భరోసా కల్పించాలని డిమాండ్
- విశ్వకర్మ కార్మిక సమస్యల పరిష్కారానికి అధిష్టానం దృష్టికి తీసుకెళ్తా
- ముఖ్య అతిథి, నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త హామీ

**తూప్రాన్, సెప్టెంబర్ 17 (సిరి న్యూస్):** తూప్రాన్ లో బుధవారం ఉదయం గణంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు గణాంగా నిర్వహించారు. విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా ఈ విషయమై విశ్వకర్మ కార్మిక సమస్యల పరిష్కారానికి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లుతా అని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త హామీ ఇస్తూ హాజరైన ప్రతి ఒక్కరికి విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తూప్రాన్ పట్టణంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు విశ్వకర్మ కార్మిక సంఘం ఆధ్వర్యంలో విశేషంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ చారి విశ్వకర్మ జండాలను ఎగురవేశారు. పట్టణ వీధులన్నీ ఉత్సవ శోభతో కళకళలాడాయి. తూప్రాన్ ఆర్డీవో కార్యాలయం వెనుక, లక్ష్మీ గార్డెన్స్ ముందు ఏర్పాటు చేసిన కొత్త విశ్వకర్మ కార్మిక సంఘం కార్యాలయాన్ని ప్రత్యేక అతిథిగా విచ్చేసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ప్రారంభించారు. మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం సంఘం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.అనంతరం మాజీ కౌన్సిలర్ మామిడి వెంకటేష్ మాట్లాడుతూ విశ్వకర్మ దేవుడు శిల్పకళకు మూలస్తంభం అని తెలిపారు. నేటి సమాజ నిర్మాణంలో కార్మికులు వెన్నెముక అని అన్నారు. అనంతరం సతీష్ చారి మాట్లాడుతూ ప్రభుత్వం విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వృత్తి నైపుణ్యం కలిగిన కార్మికులకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జండాను ఎగరేసిన అధ్యక్షుడు శ్రీనివాస్ చారి మాట్లాడుతూ కార్మికులు సమాజానికి వెన్నెముక అని అన్నారు. విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా పట్టణ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ కుమ్మరి రఘుపతి, లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, లయన్ కుమ్మరి రమేష్, కమ్మరి శ్రీధర్ చారి, నారాయణ చారి, యాదగిరి చారి, లక్ష్మణ చారి, నాగరాజు చారి తోపాటు సంఘ సభ్యుల భారీగా హాజరు అయ్యారు. ఈ ఉత్సవాల్లో పట్టణ ప్రముఖులు, సంఘ సభ్యులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా భక్తి ప్రపత్తులతో జై విశ్వకర్మ, జై గాయత్రీమాత అంటూ నినదించారు. అలాగే పోతరాజు పల్లి లో నారాయణ చారి ఆధ్వర్యంలో విశ్వకర్మ జండాను ఎగరేయడంతో ఉత్సాహం కలగలిపిన వాతావరణం నెలకొంది. అలాగే మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా కార్వింగ్ షాప్ వద్ద నరేష్ చారీ విశ్వకర్మ జండాను ఎగరేసారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ జయంతి విశ్వకర్మ కార్మిక సంఘం అధ్యక్షులు: వి. శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షులు : వి. బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి : వి.వెంకటేష్ చారి, కోశాధికారి : వి. వెంకటేష్ చారి, సహాయ కోశాధికారి: ఎ. నవీన్ చారి, సహాయ కార్యదర్శి: వి. రాజుచారి కార్వింగ్, సలహా ధారులు: ఎ.ప్రబాకరచారి, ప్రచార కార్యదర్శి- యస్. బ్రహ్మచారీ, సెక్రెటరి : వి. నరేష్ చారి కార్వింగ్. కార్మిక సంఘం సభ్యులు:-స్వామి చారి, యదగిరి చారి, నాగరాజు చారి, , ముత్యాలు చారి, కే.శ్రీనివాస్ చారి, అంజనేయులు చారి, వికాస్ చారి, సాయిదుర్గ చారి, సంతోష్ చారి, సదాశివ చారి, క్రిష్ణ చారి, ప్రవీణ్ చారి, భిక్షపతి చారి, నవీన్ చారి వి.శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారంలో విశ్వకర్మ జయంతి

**కొల్చారం సెప్టెంబర్ 18 (సిరి న్యూస్) :** ప్రతి సంవత్సరం భాద్రపద మాస శుక్ల తృతీయన విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ విశ్వకర్మ మహర్షి దేవశిల్పి, విశ్వనిర్మాతగా ప్రసిద్ధి చెందారు. లోకంలో సృష్టి శక్తి, నిర్మాణ వైభవం, శిల్పకళ, వాస్తుశాస్త్రం - ఇవన్నీ ఆయన కృప ప్రసాదమే. విశ్వకర్మ మహర్షి స్వర్గం, ద్వారక, హస్తినాపురం వంటి అనేక అద్భుత నగరాలను నిర్మించినవారని పురాణాలు చెబుతున్నాయి. ఆయన స్మరణతో ప్రతి కర్మలో నైపుణ్యం, సృజనాత్మకత, శ్రద్ధ కలుగుతుందని నమ్మకం. ఈ జయంతి సందర్భంగా కొల్చారం గ్రామం లో విశ్వకర్మ జయంతి ఘనంగా గురువారం నాడు నిర్వహించటం జరిగింది, మండల అధ్యక్షులు వడ్ల ప్రభాకర్ చారి మరియు గ్రామ అధ్యక్షులు కమ్మరి దుర్గపతి చారి మాట్లాడుతూ...మనమందరం శ్రమను గౌరవిస్తూ, పనిని పూజలాగా భావిస్తూ, నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సంకల్పం చేసుకుందాం. విశ్వకర్మ ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో శ్రేయస్సు, సృజనాత్మకత, సమృద్ధి నిండాలని కోరుకుంటున్నాం అని చెప్పారు, అలాగే విశ్వకర్మ విగ్రహం ను భాగ్యనగర ట్యాంక్ పై నెలకొల్పాలని తెలిపారు, విశ్వకర్మ జయంతి అంటే కేవలం ఒక కులానికి కాకుండా యావత్ ప్రపంచాన్ని సంబంధించింది అని అందరూ జయంతి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు, అలాగే జగతికి సృష్టికర్మ అయినటువంటి విశ్వకర్మ జయంతి రోజును సెలవు దినం గా ప్రకటించి ప్రభుత్వమే అధికారికంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలను జరపాలని కోరడం జరిగింది , ఈ కార్యక్రమంలో లో గ్రామ విశ్వకర్మ సభ్యులు కమ్మరి దశరథం చారి, వడ్ల నర్సింలు చారి, వడ్ల కృష్ణమూర్తి చారి,వడ్ల సిద్దయ్య చారి,వడ్ల వీరస్వామి చారి, వడ్ల బ్రహ్మం చారి, కమ్మరి హరీష్ చారి, వడ్ల ఎల్లయ్య చారి, కమ్మరి అశోక్ చారి, కమ్మరి శ్రీహరి చారి, కమ్మరి ఈశ్వర్ చారి, కమ్మరి లక్ష్మణ్ చారి తదితరులు పాల్గొన్నారు.



# కార్యదర్శిని సస్పెండ్ చేయండి

- డీపీవోను ఆదేశించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**చేగుంట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :** దళిత మహిళ కొండి లక్ష్మి( 44) ఆత్మహత్యకు కారణమైన చేగుంట మండలం పొలంపల్లి గ్రామ పంచాయతి కార్యదర్శి స్రవంతిని సస్పెండ్ చేయాలని మెదక్ జిల్లా పంచాయతి అధికారిని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య ఆదేశించారు. దళిత మహిళ కొండి లక్ష్మి ని అవమానపర్చిన పొలంపల్లి పంచాయతి కార్యదర్శి స్రవంతి పై చర్యలు తీసుకొవాలని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జాతీయ మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి సామాల అశోక్ లు బుధవారంనాడు హైదరాబాదు లోని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కార్యాలయం లో చైర్మన్ బక్కివెంకటయ్య కు వినతి పత్రం అందజేశారు.స్పందించిన చైర్మన్ బక్కివెంకటయ్య డిపిఒ కు పోన్ చేసి సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,జాతీయ మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సామాల అశోక్ లు మాట్లాడుతూ



మెదక్ జిల్లా చేగుంట మండలం పొలం పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ కొండి లక్ష్మి ఈ నెల 4 నాడు గ్రామ పంచాయతి కార్యదర్శి స్రవంతిని మా ఇంటి ముందు మొరిలను శుభ్రం చేయాలని అడుగగా ఎందె ఎక్కువ మాట్లాడుతున్నావు అని కులం పేరుతో దూషించి దాడి చేసి మురికి కాలవలలో నూకెస,.గ్రామ పంచాయతి కార్యాలయం కు పిలిపించుకొని కాళ్ళు మొక్కించుకొని అవమానపర్చిందన్నారు. అంతటి తో ఆగకుండా దళిత మహిళ పై తప్పుడు కేసు పెట్టిందన్నారు. ఈ అవమానాన్ని భరించలేక లక్ష్మి ఈ నెల 12 న గ్రామ చెరువలో దూకి ఆత్మహత్య చెసుకుందని,దళిత మహిళ ఆత్మహత్యకు కారణమైన పంచాయతి కార్యదర్శి స్రవంతి పై చేగుంట పోలీసుల నమోదు చెసిన ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులో అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కొరారు.అదే విధంగా ఉద్యోగం నుండి శాశ్వతంగా తోలగించాలని కొరారు. బాధిత దళిత మహిళ లక్ష్మి కుటుంబానికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం ప్రకారం నష్టపరిహారం, పునరావాసం కల్పించాలని కోరారు. మాల మానాడు రాష్ట్ర కార్యదర్శి శ్యామల అశోక్, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండి స్వామిలున్నారు.



చేగుంట మండల పరిదిలోని వడియారం గ్రామ శివారులో గల ఏపీఎల్ అపోలో ట్యూబ్స్ లో మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవంగా పురస్కరించుకొని బిఎంఎస్ యూనియన్ జనరల్ సెక్రటరీ నర్సింలు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం విశ్వకర్మ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కుంట రాజ్ కుమార్, చవాన్ సురేష్, శ్రీనివాస్, నవీన్ యాదవ్, సునీల్ పాస్వాన్, యూనియన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**చేగుంట సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :**



విశ్వకర్మ సమస్త వృత్తులకు మూల కారకుడు సకల చరాచర సృష్టికి మూల పురుషుడు ఆయన జయంతి సందర్భంగా నర్సాపూర్ సమీపంలోని వీర బ్రహ్మేంద్ర స్వామి దేవాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ శ్రేణులు సత్యం గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేఖర్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ రెడ్డి, పిల్లి ఆనంద్ కుమార్, వెంకటేష్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాకేష్ గౌడ్,జాన్, వడ్ల సుధాకర్ మరియు విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది

**నర్సాపూర్ ,సెప్టెంబర్ 17 (సిరి న్యూస్) :**